## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:309 | బుధవారం జూన్ 10, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


















## మహిళా సాధికారతకు

# మరో అడుగు

- మహిళా సంఘాలకు 553 ఆర్టీసీ బస్సులు పంపిణీ
- ఇందిరమ్మ రాజ్యంలోనే మహిళలకు పెద్దపీట
- వారిని కోటీశ్వరులను చేసే పనిలో వెనకడుగు లేదు
- మహిళల స్ఫూర్తితోనే తమ ప్రజాపాలన సాగుతోంది
- వారి దెబ్బకే కొందరు ఫ్రామ్‌హౌజ్‌కు పరిమితం అయ్యారు
- కెసిఆర్ హయాంలో మంత్రి పదవులు కూడా ఇవ్వలేదు
- బిజెపి కనీసం మహిళకు అధ్యక్ష పదవి ఇవ్వలేదు
- పరేడ్ గ్రౌండ్స్ సభలో సిఎం రేవంత్ రెడ్డి

మహిళా సాధికారతకు తమ సర్కార్ మరో కీలక అడుగు వేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం.. మహిళా సంఘాలకు 553 ఆర్టీసీ బస్సులు పంపిణీ చేస్తున్నామని ఉద్ఘాటించారు. మహిళా శక్తి పథకం కింద 553 బస్సులు పంపిణీ చేశామని వ్యాఖ్యానించారు. మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ అని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో బస్సులను సీఎం ప్రారంభించి ప్రసంగించారు. దేశానికి తొలి మహిళా రాష్ట్రపతిని అందించింది కాంగ్రెస్సేనని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. బీజేపీ అధ్యక్ష పదవిని ఒక్కసారైనా మహిళకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మహిళలను స్ఫూర్తిగా తీసుకుని పరిపాలన చేస్తున్నామని వివరించారు. మహిళలను పరిపాలనలో భాగస్వామ్యం చేస్తామని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలోని తొలి ఐదేళ్లలో ఒక్క మహిళకైనా మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తమ ప్రభుత్వంలో ఇద్దరు మహిళలకు మంత్రి పదవులు ఇచ్చామని ప్రస్తావించారు. మహిళలను స్ఫూర్తిగా తీసుకుని పరిపాలన చేస్తున్నామని వివరించారు.

పేజి 3లో ▶

# స్టీల్ ప్లాంట్ బాధితులకు అండగా ఉంటాం

### బాధిత కుటుంబాలకు లోకేశ్ పరామర్శ

### అధికారుల నుంచి ప్రమాద వివరాలు ఆరా



విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధిత కుటుంబాలను మంత్రి నారా లోకేశ్ పరామర్శించారు. మంగళవారం ఉదయం కేజీహెచ్ ఆస్పత్రికి చేరుకున్న మంత్రి.. మార్చురీలో ఎంతమంది ఉన్నారనే దానిపై జాయింట్ కలెక్టర్ విద్యాధరిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో చనిపోయిన ఎమినిది మంది బంధువులను పరామర్శించారు. వారి నుంచి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. పేజి 3లో ▶

## భారీ వర్ష సూచన..

### హైదరాబాద్‌లో మొదలైన వాన జోరు



- పలుజిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
- గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురుగాలులు
- రంగారెడ్డి, వికారాబాద్, మెదక్‌లో భారీ వర్ష సూచన
- హైదరాబాద్‌లో ఉరుములు, మెరుపులతో వర్షం
- ఈదురుగాలులకు చెట్లు నేలకొరిగిన ఘటనలు
- పలుచోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం
- ముషీరాబాద్‌లో విద్యుత్ సరఫరా అంతరాయం

3లో

# పశ్చిమాసియా ఉద్రిక్తతలు..

# కువైట్ పాలకులకు మోదీ ఫోన్

## మోదీ కువైట్ యువరాజుతో ఫోన్‌లో చర్చ

- ఇరాన్ డ్రోన్ దాడులను భారత్ ఖండించింది
- భారతీయుల భద్రతపై ఆరా
- పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ఆందోళన
- శాంతి కోసం దౌత్య పరిష్కారాల పిలుపు
- కువైట్ సార్వభౌమాధికారానికి మద్దతు
- దాడుల్లో భారతీయుల మృతి పట్ల దిగ్భ్రాంతి
- పరిస్థితులను భారత్ నిశితంగా పరిశీలిస్తోంది



దిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ప్రధాని మోదీ కువైట్ పాలకులకు ఫోన్ చేశారు. కువైట్ యువరాజు (అమీర్) షేక్ మెషల్ అల్ అహ్మద్ అల్ జబీర్ అల్ సబాతో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆ దేశంపై ఇరాన్ చేసిన దాడులను ఖండించారు. అక్కడి భారతీయుల క్షేమ సమాచారం గురించి ఆరా తీశారు. ఆ ప్రాంతంలో శాంతి పునరుద్ధరణ కోసం దౌత్య పరిష్కారాలు కనుగొనాలని మోదీ పిలుపునిచ్చారు.
పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరగడంపై మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారని.. కువైట్ సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతపై జరుగుతున్న దాడులను భారత్ తీవ్రంగా ఖండిస్తోందని ప్రధానమంత్రి కార్యాలయం ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ఇటీవల కువైట్, బహ్రెయిన్‌లోని పలు ప్రాంతాలపై ఇరాన్ డ్రోన్ దాడులకు పాల్పడింది. కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయంపై టెహ్రాన్ చేసిన దాడిలో ఓ భారతీయుడు ప్రాణాలు కోల్పోగా పదుల సంఖ్యలో ప్రయాణికులు, సిబ్బంది గాయపడ్డారు. మార్చిలోనూ కువైట్‌లోని ఓ విద్యుత్ నీటి శుద్ధి కర్మాగారంపై జరిగిన డ్రోన్ దాడిలో ఓ భారతీయుడు ప్రాణాలు కోల్పోయాడు.

## తమిళనాడులో మహిళల రక్షణ కోసం..'సింగపెన్' టాస్క్ ఫోర్స్'



- మహిళల భద్రత కోసం 'సింగపెన్' టాస్క్ ఫోర్స్
- ప్రత్యేక మహిళా పోలీస్ విభాగం ప్రారంభం
- రూ.354 కోట్ల నిధులు కేటాయింపు
- మహిళలు, చిన్నారులపై నేరాల నియంత్రణే లక్ష్యం
- ప్రత్యేక గస్తీ వాహనాల ప్రారంభం
- రాష్ట్రవ్యాప్తంగా డ్రోన్‌లతో నిఘా
- వేధింపులపై తక్షణ చర్యలు

3లో

## మహిళలు ఎదుగుతుంటే ఓర్వలేని బిఆర్ఎస్

ఫ్రీ బస్సు తీసుకొస్తే కళ్లల్లో నిప్పులు పోసుకున్నారు

మంత్రి సీతక్క ఘాటు విమర్శలు



మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని కాంగ్రెస్ సర్కార్ కోరుకుంటే బీఆర్ఎస్ ఏడుస్తోందని మంత్రి సీతక్క విమర్శించారు. మహిళలు ఎదిగితే బీఆర్ఎస్ ఓర్వలేకపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేజి 3లో ▶

## హత్య కేసులో అప్పీలు విచారణకు 40 ఏళ్లా..?

### సుప్రీం ఆందోళన



3లో

## ధాన్యం కొనుగోళ్లపై కేంద్రం తిరకాసు

- మరోమారు కేంద్రానికి లేఖ రాస్తా
- 8 లక్షల మెట్రిక్ టన్నుల మొక్క జొన్న కొనుగోలు
- హమాలీల కొరత కూడా సేకరణలో అడ్డంకి
- ధాన్యం సేకరణలో ప్రతిపక్షాల విమర్శలు అర్ధరహితం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బాధ్యతారాహిత విమర్శలు
- మేడిగడ్డలో నీళ్లు నింపితే కొట్టకుపోతాయన్న ఎన్‌డీఎస్ఏ
- మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



తెలంగాణ రాష్ట్రంలోని వడ్లకు ఇతర రాష్టాల్లో డిమాండ్ లేదని పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అందుకే ఈ వడ్లను కేంద్రం కొనుగోలు చేయడానికి సుముఖంగా లేదన్నారు. మంగళవారం హైదరాబాద్ సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో పండించిన 75 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయాలని మరోసారి కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి లేఖ రాస్తానని ఆయన స్పష్టం చేశారు. ఇంకా రెండు లక్షల మెట్రిక్ టన్నుల ప్రోక్యూర్‌మెంట్ వచ్చే అవకాశం ఉందన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఇంకా పంట సాగవుతుందని చెప్పారు. ప్రతిపక్షాలు చెప్పేవన్నీ ఆబద్ధాలేనని పేర్కొన్నారు. పౌర సరఫరాల శాఖ కార్యాలయం నుంచి నేరుగా ఆన్‌లైన్‌లో రైతులు, మహిళా సంఘాల అకౌంట్‌లో నగదు వేస్తున్నామని చెప్పారు. మహిళ సంఘాలకు కేంద్ర ప్రభుత్వం నిధుల నుంచి రూ.170 కోట్లు చెల్లించామని వివరించారు.

పేజి 3లో ▶

## విశాఖ స్టీల్ ప్లాంట్ దుర్ఘటన బాధాకరం

- ఘటనపై ముగ్గురు నిపుణులతో కమిటీ ఏర్పాటు
- బాధితులను పరామర్శించిన డిప్యూటి సిఎం పవన్



విశాఖ ఉక్కు కర్మాగారంలో మెటల్ లిక్విడ్ లాడిల్ పేలి ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మంగళవారం విశాఖకు చేరుకున్న ఆయన, మొదట ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. అనంతరం స్టీల్ ఎలాంట్ పరిధిలోని ప్రమాద స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, యాజమాన్యంతో మాట్లాడారు. ఆ తర్వాత ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఘోర ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు కోసం ముగ్గురు నిపుణులతో కూడిన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని, త్వరలోనే ఈ కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

పేజి 3లో ▶

## అనంతబాబుకు జైల్లో వసతుల కల్పన పిటిషన్‌పై విచారణ వాయిదా



3లో

## మోహన్ నాయక్ ఆస్తులు వందకోట్లకు పైగానే



3లో




# మహిళా సాధికారతకు మరో అడుగు

రెండోవ పేజీ తరువాయి

మహిళలను పరిపాలనలో భాగస్వామ్యం చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. మహిళా సంఘాల్లో 67 లక్షల మంది ఆడబిడ్డలు ఉన్నారని తెలిపారు. ఆడబిడ్డలతో పెట్టుకుంటే అధికారంలో ఉంటారా? అని ప్రశ్నించారు. తమ అక్కలు పెట్టిన వాతలతోనే కొందరు ఫామ్‌హౌస్‌లో పండుకున్నారని విమర్శించారు. ఉచిత బస్సుతో స్కూళ్లలో ఆడపిల్లల డ్రాపౌట్స్ తగ్గాయని అన్నారు. ఉచిత బస్సు పథకం కోసం రూ.10 వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. కడుపు నిండా విషం పెట్టుకుని ఉచిత బస్సు పథకం ఆపాలని కొంతమంది చూశారని ధ్వజమెత్తారు. ఆటో డ్రైవర్లను రెచ్చగొట్టి రోడ్డుపైకి పంపారని సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహించారు. 27 వేల స్కూళ్ల నిర్వహణ బాధ్యత కూడా ఆడబిడ్డలకు అప్పగించామని తెలిపారు. మిడ్ డే మీల్ పథకం సరుకులు కూడా మహిళలే సరఫరా చేస్తున్నారని వెల్లడించారు. పెట్రోల్ బంకుల నిర్వహణ అప్పగించడంతో లక్షలు సంపాదిస్తున్నారని చెప్పుకొచ్చారు. 8 వేల స్త్రీ శక్తి భవనాలు ఒకేసారి పూర్తిచేస్తామని అన్నారు. కార్పొరేట్ ఆఫీస్‌ల కంటే మిన్నగా స్త్రీ శక్తి భవనాలు ఉంటాయని వివరించారు. హైటెక్ సిటీ దగ్గర మహిళలకు రూ.1000 కోట్ల భూమి కేటాయించామని ప్రస్తావించారు. 106 స్టాల్స్‌తో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో మాల్ నిర్మించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మారుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. దళారులు, దోపిడీదారులకు తమ ప్రభుత్వంలో చోటులేదని స్పష్టం చేశారు. 2034 వరకు ప్రజాప్రభుత్వం కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆడబిడ్డలకు అండగా ఉండే బాధ్యత తమదని తెలిపారు. ఎవరెన్నీ కుట్రలు చేసినా మహిళా సంఘాలను ఆదుకుంటున్నామని చెప్పుకొచ్చారు. రూ.60 వేల కోట్ల రుణాలతో ఆర్థికంగా నిలబెడుతున్నామని తెలిపారు. ఆడబిడ్డలు సంతోషంగా ఉండాలని మంచి చీరలు ఇస్తున్నామని వివరించారు. కేసీఆర్ హయాంలో ఇచ్చిన చీరలను ఎవరైనా కట్టుకున్నారా? అని ప్రశ్నించారు. ఆడబిడ్డల సంక్షేమానికి అన్నివేళలా కృషిచేస్తామని తెలిపారు. పంట మార్పిడి విషయంలో మహిళలు చొరవ చూపాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

మన సంస్కృతి, సంప్రదాయల్లో మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే మహిళలకు గుర్తింపు ఉంటుంది. మహిళలకు ఇవ్వాల్సిన రూ.4వేల కోట్ల సున్నా వడ్డీ నగదును గత ప్రభుత్వం చెల్లించలేదు. మహిళలతో పెట్టుకున్న ఎవరైనా అధికారంలో ఉంటారా? మహిళలతో పెట్టుకున్నందుకే బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయింది. మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ఆర్టీసీకి రూ.10,500 కోట్లు చెల్లించాం' అన్నారు. అందరికంటే ముందుంటామని మహిళలు నిరూపిస్తున్నారు. వ్యవసాయానికి ప్రాణవాయువు ఆడబిడ్డలు. ఆడబిడ్డ పుడితే.. మహాలక్ష్మి వచ్చిందని సంతోషపడే సంస్కృతి మనది. మన సంస్కృతి, సంప్రదాయాల్లో మహిళలకు ప్రత్యేక గుర్తిపు ఉంది. మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ఇందిరాగాంధీకి దక్కుతుంది. మహిళలను స్ఫూర్తిగా తీసుకొని మేం పరిపాలన చేస్తున్నాం. అమెరికాలో మహిళలకు ఓటు హక్కు వచ్చేందుకు వందల ఏళ్లు పట్టింది. భారత్‌కు స్వాతంత్ర్యం రాగానే మహిళలకు ఓటు హక్కు ఇచ్చిన ఘనత నెహ్రూకే దక్కుతుందని రేవంత్ అన్నారు. స్థానిక ఎన్నికల్లో మహిళలకు రాజీవ్‌గాంధీ రిజర్వేషన్లు ఇచ్చారు. సోనియా గాంధీ 2013లో చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వాలని బిల్లు ప్రవేశపెట్టారు. అంబానీ, ఆదానీలకు పోటీగా పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్‌ను రాష్ట్ర మహిళలు నిర్వహిస్తున్నారు. త్వరలోనే మహిళా శక్తి భవనాలు నిర్మిస్తామని అన్నారు.

## సంక్షోభాల్లోనే పొదుపు గుర్తుకు వస్తుందా?

ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల దేశ ప్రజలు పొదుపు చర్యలను పాటించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వంలో పొదుపు చర్యలు మొదలయ్యాయి. ఆంధ్రప్రదేశ్ సహా మరికొన్ని రాష్ట్రాలు ప్రధాని సూచనను శిరసావహిస్తూ ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించే పొదుపు చర్యలకు శ్రీకారం చుట్టాయి. గత నెల హైదరాబాదులో జరిగిన సభలో ప్రజలందరూ పెట్రోల్, డీజిల్ వాడకం తగ్గించాలనీ, ప్రజా రవాణాను ఎక్కువగా వినియోగించుకోవాలనీ పిలుపునిస్తూనే, విదేశీ మారక ద్రవ్యాన్ని కాపాడుకోవడానికి బంగారం కొనుగోళ్లను వాయిదా వేసుకోవాలని కూడా చెప్పారు.పొదుపు పాటించాలని ప్రజలకు పాలకులు పిలుపునివ్వడం మన దేశంలో ఇదే మొదటిసారి కాదు. దేశ ఆర్థిక పరిస్థితి ఎప్పుడు చిక్కుల్లో పడినా, ప్రపంచ పరిణామాల నేపథ్యంలో ఏ ఆర్థిక సంక్షోభం ముంచుకొచ్చినా అప్పటికప్పుడు పొదుపు చర్యల వైపు పరుగులు పెట్టడం మనకు అలవాటే! నిజానికి ప్రజలు, ప్రభుత్వాలు పొదుపు పాటించడం మంచిదే! అయితే పొదుపు అన్నది మన జీవితంలో ఓ అంతర్భాగం కావాలి. కానీ వ్యక్తిగతంగా, ప్రభుత్వపరంగా ఇబ్బందులు ఎదురైనప్పుడే పొదుపు గుర్తుకు రావడం, మిగతా సమయాల్లో దుబారా చేయడం భారతీయులకు అలవాటైపోయింది.దేశంలో కొనుగోళ్ల సంస్కృతి విపరీతంగా పెరిగిపోయిన తర్వాత-- ఎక్కువ మంది ప్రజలు అంతకుముందులా కొద్దిగా పాడైన వస్తువులను బాగు చేయించుకొని తిరిగి వాడటం లేదు. పాతవి పడేసి కొత్తవి కొంటున్నారు. ఉదాహరణకు గతంలో ప్రజలు తాము ధరించే చెప్పులు పాడైతే వాటిని కుట్టించుకొని మరికొంత కాలం వాడేవారు. కానీ ఇప్పుడు దాదాపు ఆ పరిస్థితి లేదు. నేటి కొనుగోళ్ల సంస్కృతిలో అన్ని రకాల ఉత్పత్తులు ఇబ్బడి ముబ్బడిగా మార్కెట్లను ముంచెత్తుతున్నాయి. దానివల్ల, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగాయన్న మాట నిజమేగానీ, ప్రజల్లో పొదుపు పట్ల అవగాహన పూర్తిగా లోపించింది. ప్రభుత్వాలు సైతం ప్రజలను పొదుపు పట్ల చైతన్యవంతం చేయడం లేదు.ఆర్థిక మాంద్యం లేదా ఆర్థిక సంక్షోభం తలెత్తినప్పుడు మాత్రమే పొదుపు మంత్రం జపించడం, మిగతా సమయంలో దానిపై దృష్టి పెట్టకపోవడం ఏ ఆర్థిక వ్యవస్థకూ మేలు చేయదు. నిజానికి నేడు ప్రపంచంలో భారత్ సహా మెజార్టీ దేశాలు బడ్జెట్ లోటుతోనే నడుస్తున్నాయి. ప్రభుత్వ రాబడి కంటే ఖర్చులు పెరిగిపోయినప్పుడు బడ్జెట్ లోటు ఏర్పడుతుంది. దాన్ని భర్తీ చేయడానికి పన్నులు పెంచడం, ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించుకోవడం, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో కోత పెట్టడం అనివార్యం. అయితే అధికారంలో ఉండేవారు నిరంతరం రాబోయే ఎన్నికలలో ఎలా గెలవాలన్న అంశం మీదే దృష్టి పెడతారు. కాబట్టి ఇలాంటి చర్యలతో ప్రజల ఆగ్రహాన్ని చవిచూడాల్సి ఉంటుందన్న భయంతో ఆ నిర్ణయాలను వాయిదా వేస్తుంటారు. అందుకే ప్రస్తుతం లోటు బడ్జెట్‌ను కొనసాగిస్తూనే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలు కోసం ప్రతి ఏటా అప్పుల మీద అప్పులు చేస్తున్నారు. ఇది ఒక రకంగా ఆర్థిక సంక్షోభమే. కానీ, ఈ నిజాన్ని ఏ ప్రభుత్వమూ బహిరంగంగా చెప్పదు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వాలకు అప్పులు ఇచ్చే ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు తదితర అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు అప్పు ఇవ్వడానికి కొన్ని ఆంక్షలు

# మహిళలు ఎదుగుతుంటే ఓర్వలేని బిఆర్ఎస్

రెండోవ పేజీ తరువాయి

మహిళల కోసం ఫ్రీ బస్ స్కీమ్ తీసుకొస్తే కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని బీఆర్ఎస్ పై ఫైర్ అయ్యారు. మంగళవారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ ప్రభుత్వం మహిళా శక్తి సభ నిర్వహించింది. మంత్రి సీతక్క ఈ సభకు హాజరై ప్రసగించారు. రాష్ట్రంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు రూ.61 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని తెలిపారు. రూ.2 వేల కోట్ల వడ్డీ డబ్బులను ప్రభుత్వమే చెల్లింస్తుదని చెప్పారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఉపాధి కల్పిస్తున్నామన్నారు. మూడు వేలకు పైగా మహిళా సంఘాలకు ఐకేపీ సెంటర్లు ఇచ్చామని.. వీటి ద్వారా ఆడబిడ్డలకు గతేడాది రూ.159 కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో చదువుకోని 12 లక్షల మంది మహిళలకు చదువు చెప్పిస్తున్నామన్నారు. 60 ఏళ్లు దాటిన మహిళలను కూడా మహిళా సంఘాల్లో చేర్చుతున్నామని తెలిపారు. గ్రామీణ మహిళలు స్వయంగా తయారు చేసే ఉత్పత్తులను ప్రపంచానికి చూపిస్తున్నామని అన్నారు.

# మోహన్ నాయక్ ఆస్తులు వందకోట్లకు పైగానే

రెండోవ పేజీ తరువాయి

**ఆర్అండ్‌బీ ఈఎన్‌సీ మోహన్ నాయక్ ఇంట్లో సొదాలు**

**భారీగా బంగారం, నగదు, ఆస్తులు గుర్తించిన ఎసిబి**

**కిలో బంగారం, 60 లక్షల నగదు స్వాధీనం**

ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణల నేపథ్యంలో రోడ్లు మరియు భవనాల శాఖ (ఆర్అండ్‌బీ) ఈఎన్‌సీ మోహన్ నాయక్ నివాసంతో పాటు ఆయనకు సంబంధించిన పలు ప్రాంతాల్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు విస్తృత స్థాయిలో సోదాలు చేపట్టారు. హైదరాబాద్ లోని ఆయన నివాసంలో ఉదయం నుంచి తనిఖీలు కొనసాగాయి. మోహన్ నాయక్ ఈఎన్‌సీ హోదాలో ఉన్న సమయంలో వందల కోట్ల రూపాయల విలువైన ఆస్తులను కూడబెట్టినట్లు ఆరోపణలు రావడంతో ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో మొత్తం 11 చోట్ల ఏకకాలంలో దాడులు చేపట్టారు. మియాపూర్ లోని ఓ గేటెడ్ కమ్యూనిటీలో ఉన్న విల్లా నంబర్-98లో డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏసీబీ బృందాలు సోదాలు నిర్వహించాయి. భద్రతా కారణాల దృష్ట్యా అధికారుల అనుమతి లేకుండా ఎవరినీ లోపలికి అనుమతించ లేదు. సోదాల సందర్భంగా పలు కీలక పత్రాలు, ఆస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లు, నగదు, బంగారు ఆభరణాలను అధికారులు గుర్తించినట్లు సమాచారం. ప్రాథమిక సమాచారం ప్రకారం.. రోడ్ల నిర్మాణాలకు సంబంధించిన టెండర్ల కేటాయింపుల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు మోహన్ నాయక్‌పై గతంలోనే పలు ఆరోపణలు వచ్చాయి. ముఖ్యంగా కాంట్రాక్టర్లకు టెండర్లు కేటాయించే పక్రియలో అక్రమాలకు పాల్పడినట్లు వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఏసీబీ విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది.

సోదాలు ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో పూర్తి స్థాయి లెక్కలు, స్వాధీనం చేసుకున్న ఆస్తుల విలువపై అధికారిక వివరాలు వెల్లడించాల్సి ఉంది. సాయంత్రం వరకు ఈ తనిఖీలు కొనసాగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. సోదాలు పూర్తయిన అనంతరం కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఏసీబీ వెల్లడించనున్నారు. మోహన్ నాయక్ ఇంటితోపాటు 15 ప్రాంతాల్లోని ఆయన బంధువుల నివాసాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. అతడి ఇంట్లో 20కి పైగా విదేశీ మద్యం సీసాలను గుర్తించారు. మంగళవారం ఉదయం నుంచి తనిఖీలు కొనసాగుతున్నాయని, సోదాలు పూర్తయిన తర్వాత వివరాలు వెల్లడిస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు. మోహన్ నాయక్ ఇంట్లో చేపట్టిన తనిఖీల్లో రూ.60లక్షల నగదు గుర్తించినట్లు ఏసీబీ జాయింట్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. కిలో బంగారు నగలు, 13 బంగారు బిస్కెట్లు గుర్తించినట్లు తెలిపారు. హైదరాబాద్, నిజామాబాద్‌లో ఇళ్ల స్థలాల పత్రాలు గుర్తించామని తెలిపారు. మరోవైపు, మోహన్ నాయక్ కార్యాలయంలోనూ ఏసీబీ సోదాలు జరిపింది. ఎర్రమంజిల్‌లోని కార్యాలయంలో పలు ఫైళ్లను తనిఖీ చేస్తున్నారు. అక్కడి అధికారుల నుంచి కూడా వివరాలు సేకరిస్తున్నారు. అతడి ఆస్తుల విలువ రూ.100 కోట్లకు పైనే ఉంటుందని ఏసీబీ అంచనా వేస్తోంది.

# భారీ వర్ష సూచన..

## హైదరాబాద్‌లో మొదలైన వాన జోరు

రెండోవ పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో మంగళ, బుధవారాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో నేడు అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు తెలిపింది. గంటకు 40 నుంచి 50కి.మీ వేగంతో ఈదురుగాలులతో వర్షాలు పడొచ్చని పేర్కొంది. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్ జిల్లాలకు మోస్తరు వర్ష సూచన ఉన్నట్లు తెలిపిన వాతావరణ శాఖ అధికారులు.. కామారెడ్డిలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే, బుధవారం వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.

హైదరాబాద్‌లో భారీ వర్షం

మరోవైపు, హైదరాబాద్ నగరంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. నగరంలో పలు చోట్ల ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈదురు గాలుల తీవ్రతకు రామ్‌నగర్‌లోని వీఎస్టీ రోడ్డులో భారీ వృక్షం నేలకొరిగింది. అలాగే, హైదర్‌గూడలోనూ ఓ భారీ వృక్షం నేలకొరగడంతో ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. పలుచోట్ల రహదారులపై వర్షం నీరు చేరింది. ముషీరాబాద్‌లో ఈదురుగాలులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగింది.

# ధాన్యం కొనుగోళ్లపై కేంద్రం తిరకాసు

రెండోవ పేజీ తరువాయి

8 లక్షల మెట్రిక్ టన్నుల మొక్క జొన్న కూడా కొనుగోలు చేశామని తెలిపారు. క్వింటాకు రూ.1000 నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇంత బాధ్యతగా కొనుగోలు చేయలేదని చెప్పారు. భవిష్యత్తులో పాడి ప్రోక్యూర్‌మెంట్‌లో ఏ విధంగా పోవాలని దేశంలో వివిధ రాష్ట్రాల్లో ప్రత్యేక బృందాలు పర్యటిస్తున్నాయని వివరించారు. రాష్ట్రంలో హమాలీల సమస్య అధికంగా ఉందన్నారు.తెలంగాణలో ప్రస్తుతం ఉన్న స్టోరేజ్ సరిపోవడం లేదన్నారు. బుధవారం మేడిగడ్డలో మూడు బ్యారేజీల టెస్టింగ్ పక్రియపై సమీక్ష చేస్తామని చెప్పారు. ఈ మూడు బ్యారేజిల్లో నీళ్లు నింపొద్దని ఇప్పటికే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఎన్‌డీఎస్ఏ చెప్పిందని గుర్తు చేశారు. మేడిగడ్డలో నీళ్లు నింపితే కొట్టుకుపోతాయని ఎన్‌డీఎస్ఏ స్పష్టం చేసిందన్నారు. దేశంలోనే రికార్డ్ స్థాయిలో తెలంగాణలో ధాన్యం కొనుగోళ్లు చేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెంగాణలో ఎక్కువ ధాన్యం ఉత్పత్తి అయ్యిందని.. యాసంగిలో రికార్డ్ స్థాయిలో ధాన్యం కొన్నామని చెప్పారు. రబీ, ఖరీఫ్ సీజన్ కలిపి 147 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని.. ఇన్ని టన్నుల ధాన్యం సేకరణ దేశంలోనే రికార్డ్ అని తెలిపారు. వడ్ల కొనుగోళ్లకు సంబంధించి రూ.35,077 కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు. 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని.. రైతులకు ఇబ్బంది లేకుండా స్థానికంగా ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం 52 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ టార్గెట్ పెట్టిందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 75 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించిందని తెలిపారు. తెలంగాణ పొరుగు రాష్ట్రం ఏపీలో 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు మాత్రమే జరిగిందని పేర్కొన్నారు. దేశంలో ఉత్పత్తి అయ్యే వరిలో 61 శాతం తెలంగాణలోనే అవుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు ద్వారా మహిళా సంఘాలు, పీఏసీలను బలపరుస్తున్నామన్నారు. మహిళా సంఘాల ద్వారా 53 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయించామని.. రూ.171 కోట్లు మహిళా సంఘాలకు ఇచ్చామన్నారు. పీఏసీల ద్వారా 90 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ ధాన్యం కొనుగోలుపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గన్నీ బ్యాగులు అందుబాటులో లేవని దుష్ప్రచారం చేస్తున్నాయని ఫైర్ అయ్యారు. ధాన్యం కొనుగోళ్లపై ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నాయని మండిపడ్డారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీరుపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషన్‌రెడ్డి బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. దేశంలో ఏ బీజేపీ పాలిత రాష్ట్రంలోనూ.. తెలంగాణలో సేకరించినంతా ధాన్యం సేకరించలేదని తెలిపారు. అలాంటి బీజేపీ నేతలు ఇక్కడ యాత్రలు చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ప్రతిపక్షాలు చెప్పేవి అన్ని అబద్ధాలేనని మండిపడ్డారు. ధాన్యం విషయంపై కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషిని పదిసార్లు కలిశామని తెలిపారు. మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని కోరామని.. కానీ కేంద్రం ఎందుకు కొనుగోలు చేయట్లేదని ప్రశ్నించారు. రైతులపై బీజేపీ వైఖరి స్పష్టం అవుతోందని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా బాధ్యతగా ధాన్యం కొనుగోలు చేయలేదని మంత్రి ఉత్తమ్ చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో పాడి ప్రోక్యూర్‌మెంట్‌లో ఏ విధంగా పోవాలనే అంశంపై.. దేశంలో వివిధ రాష్ట్రాల్లో ప్రత్యేక బృందాలు పర్యటిస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో హమాలీల సమస్య ఎక్కువగా ఉందని ప్రస్తావించారు. మోస్ట్ అడ్వాన్స్ మోడరైజేషన్ సిస్టం తేవాలని తాము నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ దుర్ఘటన బాధాకరం

రెండోవ పేజీ తరువాయి

ఆస్పత్రిలో ఉన్న క్షతగాత్రుల వైద్య ఖర్చులన్నింటినీ ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుందని స్పష్టం చేశారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ పవన్ కల్యాణ్ కీలక ప్యాకేజీని ప్రకటించారు. ప్రమాదంలో మరణించిన రెగ్యులర్ ఉద్యోగుల కుటుంబాలకు రూ. 1.72 కోట్లు, కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలకు రూ. 45.75 లక్షల పరిహారంతో పాటు, మృతుల కుటుంబాలకు అదనంగా రూ. 25 లక్షల సహాయం అందజేస్తామన్నారు. అంతేకాకుండా, స్టీల్ ఎ÷-లాంట్ ఉద్యోగులు, కార్మికులు ఎవరూ నివాసాల గురించి ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రతి కార్మికుడు తమ రిటైర్మెంట్ వరకు స్టీల్ ఎ÷-లాంట్ క్వార్టర్స్ లోనే కొనసాగేలా ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

# స్టీల్ ప్లాంట్ బాధితుకలు అండగా ఉంటాం

రెండోవ పేజీ తరువాయి

ఆపై సెవెన్ హిల్స్ ఆస్పత్రికి మంత్రి వెళ్లారు. స్టీల్ ఎ÷-లాంట్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి సెవెన్ హిల్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సూరిబాబు, పైడిరాజు, పి.శ్రీనివాసరావు ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని, ఆసుపత్రిలో అందుతున్న చికిత్సను వైద్యులను అడిగి తెలుసుకున్నారు . అనంతరం గాయపడిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని లోకేశ్ చెప్పారు. మంత్రి లోకేశ్‌తో పాటు కేంద్రమంత్రి భూపతి రాజు, హోంమంత్రి అనిత, ఎంపీ భరత్, పల్లా శ్రీనివాసరావు.. వాసంసెట్టి బాధితులను పరామర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం జరిగింది. లాడిల్ నుంచి ద్రవ ఉక్కు బకెట్లు కింద పడిపోయాయి. పలువురు కార్మికులపై ద్రవ ఉక్కు పడి అక్కడికక్కడే బూడిదయ్యారు. ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు మృతి చెందారు. మృతదేహాలు పూర్తిగా కాలిపోయి గుర్తుపట్టలేని విధంగా మారాయి. అటు ఎనిమిది మృతదేహాలను పోస్టుమార్టం కోసం కేజీహెచ్‌కు తరలించారు. మృతదేహాలను గుర్తించేందుకు మృతుల బంధువుల శాంపిల్స్‌ను తీసుకుని ల్యాబ్‌కు పంపిస్తామని వైద్యులు చెబుతున్నారు. డీఎన్ఏ పరీక్షలు పూర్తయ్యేందుకు నాలుగు రోజుల సమయం పట్టే అవకాశం ఉంది. ఈ ప్రమాదంలో గాయపడిన వారు విశాఖలోని కిమ్స్, సెవెన్ హిల్స్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

# అనంతబాబుకు జైల్లో వసతుల కల్పన పిటిషన్‌పై విచారణ వాయిదా

రెండోవ పేజీ తరువాయి

రాజమహేంద్రవరం: డ్రైవర్ వీధి సుబ్రమణ్యం హత్య కేసుపై రాజమహేంద్రవరం ప్రత్యేక కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు, రిమాండ్ ఖైదీగా ఉన్న వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబును పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టారు. జైలులో తనకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరుతూ అతడు వేసిన పిటిషన్‌పై విచారణ నేడు జరగ్గా.. ఇరుపక్షాల వాదనలను న్యాయమూర్తి విన్నారు. అనంతబాబుపై గతంలో నేర చరిత్ర ఉందని ప్రత్యేక పీపీ ముప్పాళ్ల సుబ్బారావు కోర్టుకు తెలిపారు. ఆయనపై పలు కేసులో విచారణలో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు.

జైలు నిబంధనల ప్రకారం ఈ తరహా నిందితులకు ప్రత్యేక వసతులు ఇవ్వరాదని వాదించారు. దీంతో, కనీసం ఇంటి భోజనమైనా ఇప్పించాలని అనంతబాబు తరఫు న్యాయవాదులు కోరగా.. తదుపరి విచారణను కోర్టు ఈ నెల 18కు వాయిదా వేసింది. దీంతో ఈ అంశంపై 18న తీర్పు వెలువడే అవకాశం ఉంది. అదేరోజు ఈ హత్య కేసులో సాక్షుల వాంగ్మూలాలను ప్రత్యేక కోర్టు నమోదు చేయనుంది. అనంతబాబుకు సెక్యూరిటీగా ఉన్న సిబ్బంది సాక్ష్యం నమోదు చేయనున్నట్లు సమాచారం.

# తమిళనాడులో మహిళల రక్షణ కోసం..'సింగప్పెన్' టాస్క్ ఫోర్స్'

రెండోవ పేజీ తరువాయి

తమిళనాడు సీఎం విజయ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మహిళల భద్రత కోసం రాష్ట్రంలో 'సింగప్పెన్ స్పెషల్ టాస్క్ ఫోర్స్' అనే ప్రత్యేక మహిళా పోలీస్ విభాగాన్ని ప్రారంభించారు. మహిళలు, పిల్లలపై నేరాలను ఆపేందుకు, ఏదైనా సమస్య వచ్చినప్పుడు వెంటనే స్పందించేందుకు వీలుగా ఈ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విభాగానికి రూ. 354 కోట్లు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. సింగప్పెన్ దళం చిహ్నాన్ని ఆవిష్కరించి.. ఆ బృందాల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక గస్తీ వాహనాలను ప్రారంభించారు. ఓ వాహనాన్ని ఆయనే స్వయంగా నడిపారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ మహిళా భయంతో జీవించకూడదని.. సురక్షితంగా ఉన్నామనే భావనతో బయటకు రావాలని అన్నారు.

స్త్రీలపై వేధింపులు కేవలం శాంతిభద్రతల సమస్య మాత్రమే కాదని.. మొత్తం సమాజానికి సంబంధించిన సమస్యని విజయ్ పేర్కొన్నారు. మహిళలపై నేరాలను ఏమాత్రం ఉపేక్షించబోమని హెచ్చరించారు. రాష్ట్రంలో మహళలు, చిన్నారులపై నేరాలకు మాదకద్రవ్యాల వ్యాప్తికి సంబంధం ఉందన్నారు. డ్రగ్స్‌కు అలవాటుపడిన వారే ఎక్కువగా ఇటువంటి నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. విద్యార్థినులు, ఉద్యోగాలు చేసే మహిళల భద్రత కోసం సింగప్పెన్ బృందం రాష్ట్ర వ్యాప్తంగా డ్రోన్‌లను మోహరిస్తుందని తెలిపారు. వాటి సహాయంతో ఎక్కడ ఎవరు మహిళలను వేధించినా తక్షణమే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

# హత్య కేసులో అప్పీలు విచారణకు 40 ఏళ్లా..?

రెండోవ పేజీ తరువాయి

సుదీర్ఘకాలం పెండింగ్‌లో ఉన్న కేసులపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. కిందికోర్టు వేసిన శిక్షను సవాలు చేస్తూ.. హత్య కేసు నిందితుడు 40 ఏళ్ల క్రితం వేసిన అప్పీల్‌ను విచారించేందుకు అలహాబాద్ హైకోర్టు అసాధారణ జాప్యం చేయడంపై అత్యున్నత న్యాయస్థానం అసంతృప్తి వ్యక్తంచేసింది. ఈ సుదీర్ఘ ఆలస్యాలు కలవరపాటుకు గురిచేస్తున్నాయని.. పేరుకుపోతున్న కేసుల్ని పరిష్కరించేందుకు ఎలాంటి వినూత్న చర్యలు తీసుకుంటున్నారని హైకోర్టును ప్రశ్నించింది.

**ఈ కేసు ఏంటంటే..?**

తన సోదరుడిని హత్య చేసిన కేసులో 1983 నవంబర్‌లో ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన విజయ్ సింగ్ అరెస్టయ్యాడు. అప్పుడు ఆయన వయసు 28 ఏళ్లు. 1985 కాన్పూర్‌లోని సెషన్స్ కోర్టు విజయ్‌ను దోషిగా తేల్చింది. యావజ్జీవ కారాగార శిక్షను విధించింది. ఆ తీర్పును సవాలు చేస్తూ అతడు అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించాడు. దాదాపు 41 ఏళ్లపాటు ఆ అప్పీల్ పెండింగ్‌లోనే ఉండిపోయింది. ఈ ఫిబ్రవరిలో హైకోర్టు అతడి అప్పీల్‌ను కొట్టివేసింది. ఇప్పుడు ఈ కేసును సుప్రీంకోర్టు విచారిస్తోంది.మొత్తంగా ఈ 43 ఏళ్ల కాలంలో విజయ్ మూడు నెలలు మాత్రమే కస్టడీలో ఉన్నాడని, తన అప్పీల్‌పై తీర్పు కోసం ఎదురుచూస్తూ బెయిల్‌పై బయటే ఉన్నాడని ఈ సందర్భంగా ధర్మాసనం గుర్తించింది.

# టెండర్ల వెనుక కమీషన్ల పర్వం: దొరికిన అవినీతి తిమింగలం!

**అధికారాన్ని అడ్డం పెట్టుకుని కోట్లు వెనకేసిన ఈఎన్‌సీ మోహన్ నాయక్**

**భారీగా లభ్యమైన స్థిరాస్తి పత్రాలు.. ఇంకా కొనసాగుతున్న సోదాలు**

హైదరాబాద్ జనసముద్రం :

రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ ( ఆర్ అండ్ బి) ఇంజినీర్ ఇన్ చీఫ్ ( ఈ ఎన్ సి ) జె. మోహన్ నాయక్ ఇళ్లే లక్ష్యంగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మంగళవారం తెల్లవారుజాము నుంచి మెరుపు దాడులు నిర్వహించారు. ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే పక్కా సమాచారంతో మాదాపూర్, మియాపూర్‌లోని ఆయన నివాసాలతో పాటు హైదరాబాద్, నిజామాబాద్ పరిసర ప్రాంతాల్లోని దాదాపు 15 ప్రాంతాల్లో ఏసీబీ బృందాలు ఏకకాలంలో సోదాలు చేపట్టాయి. ఈ తనిఖీల్లో మోహన్ నాయక్ అక్రమార్జన చిట్టా చూసి అధికారులు సైతం అవాక్కయినట్లు తెలుస్తోంది.

**60 లక్షల నగదు.. కిలోల కొద్దీ బంగారం స్వాధీనం!**

ఈ సోదాలపై ఏసీబీ జాయింట్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి మీడియాకు ప్రాథమిక వివరాలు



వెల్లడించారు. మోహన్ నాయక్ నివాసంలో జరిపిన తనిఖీల్లో ఇప్పటివరకు లెక్కల్లో చూపని రూ.60 లక్షల నగదుతో పాటు కిలో బంగారు ఆభరణాలు, 13 బంగారు బిస్కెట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇంట్లో లభించిన మొత్తం బంగారం బరువు సుమారు 3 కిలోల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. వీటితో పాటు హైదరాబాద్, నిజామాబాద్ పరిసరాల్లో కోట్లాది రూపాయల విలువైన వ్యవసాయ భూములు, ఓపెన్ ప్లాట్లు, విలాసవంతమైన భవనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను అధికారులు సీజ్ చేశారు. అలాగే ఆయన నివాసంలో 20కి పైగా విదేశీ మద్యం సీసాలు లభ్యమవడం గమనార్హం.

**అధికారాన్ని అడ్డం పెట్టుకుని కమీషన్ల పర్వం!**

గత ఏడాది సెప్టెంబర్‌లో ఈఎన్‌సీగా బాధ్యతలు చేపట్టిన మోహన్ నాయక్, తన అధికారిక హోదాను అడ్డం పెట్టుకుని ఆర్‌అండ్ బీ శాఖలో టెండర్లు, కాంట్రాక్టుల కేటాయింపుల్లో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. రోడ్ల నిర్మాణాలు, ప్రభుత్వ భవనాల కాంట్రాక్టుల మంజూరులో కాంట్రాక్టర్ల దగ్గర నుండి కమీషన్ల రూపంలో భారీగా వెనకేసినట్లు ఏసీబీకి ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో ఆయన ఆర్థిక లావాదేవీలపై చాలా రోజులుగా రహస్యంగా నిఘా పెట్టిన ఏసీబీ అధికారులు, పక్కా ఆధారాలతో రంగంలోకి దిగారు. ఎర్రమంజిల్‌లోని ఆయన కార్యాలయంలోని రికార్డులను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు.

ప్రస్తుతం మోహన్ నాయక్ ఆస్తులపై ఏసీబీ సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి. తనిఖీలు పూర్తిగా ముగిసే సమయానికి ఈ అవినీతి తిమింగలం అక్రమాస్తుల విలువ సుమారు రూ.100 కోట్లకు పైగానే దాటవచ్చనే అంచనాతో ప్రభుత్వ శాఖల్లో తీవ్ర ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.

## ఏఐ ఎర్లీ చైల్డ్‌హుడ్ డెవలప్మెంట్ స్కానింగ్ పై ప్రత్యేక శిక్షణ.

దొనకొండ, జూన్ 9 :జన సముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)

ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం స్థానిక దొనబండలోకేంద్రంలో స్థానిక జడ్.పి.హెచ్ హై స్కూల్ లో పీఎం అంగన్వాడీ కార్యకర్తలకు మంగళవారం ఏఐ ఎర్లీ చైల్డ్హుడ్ డెవలప్మెంట్ స్క్రీనింగ్ కార్యక్రమం పై ప్రత్యేక శిక్షణ నిర్వహించారు ఆరేళ్లలోపు చిన్నారుల శారీరక మానసిక భాష మరియు సామాజిక అభివృద్ధి దశలను సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో గుర్తించి అభివృద్ధిలో ఏవైనా లోపాలు ఉంటే ముందుగానే తెలుసుకునేలా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు



సిడిపిఓ పరిమళ తెలిపారు ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలకు ప్రత్యేక యాప్ వినియోగ విధానం చిన్నారుల వివరాల నమోదు స్క్రీనింగ్ ప్రక్రియ నివేదిక తయారీ అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు చిన్నారుల ఎదుగుదల లో సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా వారికి తగిన వైద్య పోషకాహార సేవలు అందించే అవకాశం ఉంటుందని వివరించారు ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడం లో అంగన్వాడీ కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని సి పి డి ఓ సూచించారు శిక్షణలో డాక్టర్ వెంకట నాగ మౌళి చంద్ర మోహన్ సూపర్వైజర్ సిహెచ్ సుభాషిని అనురాధ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

## జంట హత్యల నిందితుడిపై పీడీ యాక్ట్ నమోదు

తూర్పుగోదావరి/ సీతానగరం/ జూన్ 09/ జనసముద్రం న్యూస్ :

శారీరక నేరాలకు పాల్పడుతూ, ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్న అలవాటు నేరస్థుడైన సోదాదాసీ సీతారామరాజు అలియాస్ పండు (32)పై ప్రివెంటివ్ డిటెన్షన్ (పీ.డి.) చట్టాన్ని ఉయోగించారు. స్థానిక మండలం బొబ్బిలంక గ్రామానికి చెందిన ఇతనిపై గతంలో ఒక హత్య, ఒక గంజాయి కేసుతో పాటు మొత్తం 5 క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఇటీవల బొబ్బిలంక గ్రామంలో తన మాజీ భార్య, అత్తలను దారుణంగా హత్య చేసిన సంచలన జంట హత్యల కేసులో ఇతనే ప్రధాన నిందితుడు. నిందితుడి నేర చరిత్ర, ప్రవర్తన సమాజంలో భయాందోళనలు కలిగిస్తూ, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఉండటంతో పోలీసుల ప్రతిపాదనల మేరకు జిల్లా కలెక్టర్ అండ్ జిల్లా మేజిస్ట్రేట్ పీడీ నిర్బంధ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా



పోలీస్ సూపరింటెండెంట్ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు, ఇంచార్జ్ ఎస్పి సుబ్బరాజు పర్యవేక్షణలో నార్త్ జోన్ డీఎస్పీ సిహెచ్. జీవన ఆధ్వర్యంలో రౌడీ షీటర్లు,



అలవాటు నేరస్థులపై కఠిన చర్యలు కొనసాగుతున్నాయని కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ వివి ఎస్ మూర్తి తెలిపారు. ప్రజా శాంతికి భంగం కలిగిస్తే ఎంతటి వారైనా పీడీ యాక్ట్ అమలు చేయడానికి వెనకాడబోమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీతానగరం ఎస్సై బి వినయ్ ప్రతాప్ పాల్గొన్నారు.

## ఎఫ్‌ఎల్‌ఎన్ 6 రోజుల శిక్షణ విజయవంతంగా ముగింపు

**కుకునూరు, వేలేరుపాడు మండలాల ఉపాధ్యాయులకు ఆరు రోజుల శిక్షణ పూర్తి**

**విద్యార్థుల అభ్యాస నైపుణ్యాల పెంపునకు శిక్షణ వినియోగించుకోవాలని సూచన**

**డీఆర్పీలను సన్మానించిన విద్యాశాఖ అధికారులు**

కుక్కునూరు ది 9 జూన్ 2026 జన సముద్రం ప్రతినిధి మణికంఠ



కుకునూరు మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల, కుకునూరులో నిర్వహించిన ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. కుకునూరు, వేలేరుపాడు మండలాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఈ శిక్షణలో పాల్గొని బోధనకు సంబంధించిన పలు నైపుణ్యాలను అభ్యసించారు.

ముగింపు కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ధనలక్ష్మి, గిరి భగవాన్ దాస్ పాల్గొని ఉపాధ్యాయులను అభినందించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదుల్లో సమర్థంగా అమలు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని సూచించారు. విద్యార్థుల చదవడం, రాయడం, గణిత సామర్థ్యాల పెంపునకు ఎఫ్ఎల్ఎన్ విధానాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

శిక్షణకు రిసోర్స్ పర్సన్స్‌గా దుర్గాప్రసాద్, లీలా ప్రసన్నకుమార్, రాజ్‌కుమార్ సేవలందించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో వారి కృషిని కొనియాడుతూ మండల విద్యాశాఖ అధికారులు సాలువాలతో సన్మానించి అభినందించారు. శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులకు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు.

## 'ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్' శిబిరం

తూర్పుగోదావరి/ సీతానగరం/ జూన్ 09/ జనసముద్రం న్యూస్



స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం 'ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యాధికారులు డా. వి. భవాని, డా. ఎం. శైలజారాణి కలిసి 52 మంది గర్భిణీ స్త్రీలకు ఉచితంగా రక్త పరీక్షలు చేసి, మందులను పంపిణీ చేశారు. వీరిలో 12 మందిని హైరిస్క్ గర్భిణీలుగా గుర్తించారు. ఈ సందర్భంగా డాక్టర్ భవాని మాట్లాడుతూ గర్భిణీల రక్షణ కోసం ప్రభుత్వం ప్రారంభించిన ఈ కార్యక్రమం విజయవంతంగా 10 ఏళ్లు పూర్తి చేసుకుందని తెలిపారు. గర్భిణీలు క్రమం తప్పకుండా ప్రతి నెలా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, పౌష్టికాహారం తీసుకుంటూ, వడదెబ్బ తగలకుండా తరచూ ద్రవపదార్థాలు తాగాలని సూచించారు. తల్లి, బిడ్డ క్షేమం కోసం ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు వై.ఎస్. రాయుడు, కె. ఆదిలక్ష్మి, జి. దైవకృప, కె. సుధాకర్, స్టాఫ్ నర్స్ కిరణ్మయి, ల్యాబ్ టెక్నీషియన్ శిల్ప, ఫార్మాసిస్ట్ నగేష్, ఎం.ఎల్.హెచ్.పిలు, ఏఎన్ఎంలు, ఆశా మరియు ఐసీడీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు బంధువులందరికీ మృగశిర కార్తె శుభాకాంక్షలు తెలియజేసిన రామకృష్ణ

జనసముద్రంన్యూస్, పీఏపల్లి మండలం, జూన్ 9;



తొలకరి పలకరింపుతో పుడమి పులకరించింది, అన్నదాత ఆశల విత్తనాలకు ఈ మృగశిర కార్తె వర్షాలు జీవం పోసి, పంటలు సమృద్ధిగా పండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని బాలాజీనగర్ వాస్తవ్యులు మెగావత్ రామకృష్ణ నాయక్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయం అభివృద్ధి చెందాలి, రైతన్న సంతోషంగా ఉండాలి, పల్లెలు పచ్చగా కళకళలాడాలన్నారు.

## ఏఐ ఎర్లీ చైల్డ్‌హుడ్ డెవలప్మెంట్ స్కానింగ్ పై ప్రత్యేక శిక్షణ

దొనకొండ జూన్ 9 జన సముద్రం :

మండల కేంద్రంలో స్థానిక జడ్.పి.హెచ్ హై స్కూల్ లో పీఎం అంగన్వాడీ కార్యకర్తలకు మంగళవారం ఏఐ ఎర్లీ చైల్డ్హుడ్ డెవలప్మెంట్ స్క్రీనింగ్ కార్యక్రమం పై ప్రత్యేక శిక్షణ నిర్వహించారు ఆరేళ్లలోపు చిన్నారుల శారీరక మానసిక భాష మరియు సామాజిక అభివృద్ధి దశలను సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో గుర్తించి అభివృద్ధిలో ఏవైనా లోపాలు ఉంటే ముందుగానే తెలుసుకునేలా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు సిడిపిఓ పరిమళ తెలిపారు ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలకు ప్రత్యేక యాప్ వినియోగ విధానం చిన్నారుల వివరాల నమోదు స్క్రీనింగ్ ప్రక్రియ నివేదిక తయారీ అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు చిన్నారుల ఎదుగుదల లో సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా వారికి తగిన వైద్య



పోషకాహార సేవలు అందించే అవకాశం ఉంటుందని వివరించారు ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడం లో అంగన్వాడీ కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని సి పి డి ఓ సూచించారు శిక్షణలో డాక్టర్ వెంకట నాగ మౌళి చంద్ర మోహన్ సూపర్వైజర్ సిహెచ్ సుభాషిని అనురాధ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

## బాలికల రక్షణ, విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి.. ద్వారకాతిరుమలలో ముగిసిన 'కిశోరి వికాసం'.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 9 ద్వారకాతిరుమల ప్రతినిధి.

జంగారెడ్డిగూడెం ప్రాజెక్ట్ పరిధిలోని ద్వారకాతిరుమలలో మంగళవారం 'కిశోరి వికాసం' ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల సంరక్షణ కార్యాలయం డి సి పి యు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమం, బాలికల సాధికారతపై అవగాహన కల్పించేలా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీసీపీయూ సిబ్బంది వై. రాజ్ కుమార్ మాట్లాడుతూ... సమాజంలో బాల్య వివాహాల దురాచారాన్ని రూపుమాపడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. బాలికల విద్యే వారికి కొండంత అండని, చదువు ద్వారానే వారు ఉన్నత స్థానాలకు చేరుకోగలరని పేర్కొన్నారు. ముఖ్యంగా పాఠశాలలకు దూరమైన బాలికలను తిరిగి విద్యాప్రవాహంలోకి చేర్చడం, వారి భద్రత కోసం గ్రామ సభల్లో బాలల సంరక్షణ అంశాలను చర్చించడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు.కార్యక్రమంలో



ఐసీడీఎస్ సూపర్వైజర్ మేరీ, గ్రామ మహిళా పోలీసు టీ. కమల, అంగన్‌వాడీ కార్యకర్తలు మాణిక్యాంబా, కృష్ణవేణి, ఏఎన్ఎమ్ రమ్య, హెల్పర్ రేనమ్మ పాల్గొన్నారు. ప్రసంగాల్లో బాలల హక్కుల పరిరక్షణ, బాలికల భద్రత మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి తల్లిదండ్రులకు, బాలికలకు వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక బాలబాలికలు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని, బాలల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు.

## కొమరవోలు డ్రైనేజీ పూడికతీత పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజి

జనసముద్రం న్యూస్ పామర్రు నియోజవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జూన్.09.

కొమరవోలు డ్రైనేజీ పూడికతీత పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు.

మంగళవారం సాయంత్రం గుడివాడ మండల పరిధిలోని కొమరవోలు డ్రైనేజీ పూడికతీత పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా గుడివాడ ప్రధాన రహదారికి సమీపంలో చేపట్టిన పూడికతీత పనులను పరిశీలించి అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులు పూర్తి కావడానికి ఇంకా ఎంత సమయం పడుతుందని ప్రశ్నించగా, రాబోయే రెండు వారాల్లో పనులను పూర్తిచేస్తామని అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, 2013 సంవత్సరం తర్వాత కొమరవోలు డ్రైనేజీకి పూడికతీత పనులు చేపట్టడం ఇదే తొలిసారని కలెక్టర్‌కు వివరించారు.

అనంతరం శేరిదింటకుర్రు సమీపంలో ప్రోక్లైన్ యంత్రాలతో కొనసాగుతున్న పూడికతీత పనులను కలెక్టర్ పరిశీలించారు. డ్రైనేజీ కట్ట లోపల దిగువన



విద్యుత్ స్తంభాలు ఉండటం వల్ల పూడికను తీసి కట్టపై వేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దీంతో పనుల పురోగతి మందగిస్తోందని అధికారులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.

దీనిపై స్పందించిన కలెక్టర్ వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, విద్యుత్ స్తంభాల లైన్‌ను కట్టపైకి మార్చేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూసుకుని పూడికతీత కార్యక్రమాన్ని వేగవంతం చేసి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

కలెక్టర్ వెంట డ్రైనేజీ శాఖ ఈఈ కిరణ్, ఇంజనీరింగ్ అధికారులు కుమార్, చిరంజీవి ఉన్నారు.

## భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

మొగల్తూరు జూన్ 9 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్



పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కేపీ పాలెం తూర్పు తాళ్ళు గ్రామాల మధ్య చోటా హనుమాన్ సెంటర్లో వేంచేసియున్న శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం నందు మంగళవారం ఉదయం గ్రామానికి చెందిన ప్రముఖ తెలుగుదేశం పార్టీ నాయకుడు, నరసాపురం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అందే సత్యనారాయణ రత్నకుమారి, అల్లుడు నెల్లూరి వెంకట దుర్గారావు లీలా భవాని, సిరిగినీడి సతీష్, వంశి, మరియు వినీత్ సాయి మణిశర్మ, పార్ధు శ్రీ మణికంఠ, సోహిత్ రామ్ వినయ్, సోహన్ కార్తికేయ కుటుంబ సభ్యులు శ్రీ భక్త ఆంజనేయ స్వామి వారికి ఘనంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు అత్యంత వైభవముగా నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామం నలుమూలల నుండి సుమారుగా 300 మంది భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదమును స్వీకరించారు. కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు.

# చర్ల మండల కాంగ్రెస్ నాయకులు, ముఖ్య కార్యకర్తలతో ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య ఆత్మీయ సమ్మేళనం.

**జన సముద్రం న్యూస్ జూన్ 9 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా**

చర్ల మండల సీనియ ర్ కాంగ్రెస్ నేత మేడ్చెర్ల కుమార్ నివాసంలో గౌరవ తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చర్ల మండల కాంగ్రెస్ లీడర్స్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఆయన కలిసి వారి సమస్యలు, స్థానిక అభివృద్ధి అంశాలు, ప్రజా సమస్యలు మరియు ప్రస్తుత రాజకీయ పరిణామాలపై విస్తృతంగా చర్చించారు.

గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాల



అమలు, ప్రజలకు మరింత చేరువ కావాల్సిన అవసరంపై నాయకులు తమ అభిప్రాయాలను శ్రీ పొదెం వద్దవ్యక్తం చేశారు. అలాగే, పార్టీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని శ్రీ పొదెం వీరయ్య పార్టీ క్యాడర్ కు సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి వచ్చిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు



పెద్ద సంఖ్యలో ఈ సమావేశంలో పాల్గొని పార్టీ అభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలు గురించి తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు.

## జమ్మికుంట లో ముగిసిన జనగణన ప్రక్రియ

**డిజిటల్ సెన్సెస్-2026 లో ఉపాధ్యాయుల పాత్ర అమోఘం.**

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 9 జూన్**







1దేశవ్యాప్తంగా సెన్సెస్ 2026 జనగణన ప్రక్రియ ఎట్టకేలకు జూన్ 9 తో ముగిసింది.

దేశంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారం రాష్ట్రాలలో జిల్లా కేంద్రాలలో ప్రతిష్టాత్మకంగా జనగణన ప్రారంభించింది. మే 10 నుండి జూన్ 9 వరకు జనగణన కొనసాగింది. ఆఖరి రోజు కావడంతో జమ్మికుంట మున్సిపల్ కేంద్రంలో జనగణన ఎన్నిమేరేటర్లు, సూపర్ వైజర్లు తమకు కేటాయించిన బ్లాక్ లలోని గణన గృహాలు, కుటుంబాల సంఖ్యను ఉన్నతధికారులకు సమర్పించారు.మందు వేసవిలో మొదటి దఫా డిజిటల్ సెన్సస్-2026 నిర్వహణ లో ఉపాధ్యాయులు తమ బాధ్యతలు నిర్వహించడం గమనార్హం. దాదాపు 34 ప్రశ్నలతో కూడిన డిజిటల్ సెన్సెస్ 2026 సాఫీగా కొనసాగింది.సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ఈ జనగణన ప్రక్రియ తోడ్పడుతుందనే భావకూడ ప్రజలు కూడా అందుకు సహకరించడంతో జనగణన ప్రక్రియ సాఫీగా ముగిసింది. ఎన్యుమరేటర్లుగా, సూపర్ వైజర్లు గా ప్రభుత్వ ఉపాధ్యాయులను విధులలోకి తీసుకొని బాధ్యతలను అప్పగించడంతో ప్రక్రియ ముగిసింది. సెన్సస్ కు సంబంధించిన ట్రైనింగ్ రెమ్యునరేషన్ హాజరు సర్టిఫికెట్లు తక్షణమే విడుదల చేయాలని ఉన్నతస్థాయి అధికారులను కోరారు.

## నేడు కారంపూడిలో జరుగనున్న ప్రజాదర్బార్

**జనసముద్రంన్యూస్, కారంపూడి, పల్నాడు జిల్లా, జూన్ 9;**



కారంపూడి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నేడు అనగా బుధవారం ఉదయం 10.30 నిమిషాలకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేతృత్వంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు శాసన సభ్యుల వారి కార్యాలయం మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. కావున మండల ప్రజలు సమయపాలన పాటించి, వ్యక్తిగత ఆధార్ జిరాక్స్ తో హాజరై, సమస్యలను అర్జీల రూపంలో సమర్పించాలని పేర్కొంది.

## మాటు వేసి.. మహిళను గొడ్డళ్లతో నరికి చంపారు

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, పల్నాడు జిల్లా, జూన్ 9;**



పల్నాడు జిల్లా వెల్దుర్తిలో ఒంటరిగా నివసిస్తున్న వీరమ్మ (45) సోమవారం హత్యకు గురైన విషయం తెలిసిందే. వర్షం పడటంతో ఆమె డాబా పైనుంచి కిందకు దిగుతుండగా గుర్తుతెలియని వ్యక్తులు గొడ్డళ్లతో దాడి చేసి నరికి చంపారు. ఆస్తి వివాదాలు, కుటుంబ కలహాల నేపథ్యంలోనే ఈ దారుణం జరిగిందని, బంధువుల ప్రమేయంపై అనుమానాలు ఉన్నాయని తెలుస్తోంది. మృతురాలి కుమారుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి హంతకుల కోసం గాలిస్తున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**జనసముద్రంన్యూస్,పీఏపల్లి మండలం, నల్గొండ జిల్లా, జూన్ 9 ;**



బాలాజీ నగర్ లో గుండె పోటు తో మరణించిన మేస్త్రి డేవిడ్ భార్యకు మెగావత్ రామకృష్ణ తన వంతు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన డేవిడ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## బిర్సా ముండా 126 వ వర్ధంతి

**జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం మండలం జూన్ 9**



మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం మడ గూడెం గ్రామంలో ఈ రోజు జూన్ 9 న ఆదివాసి పోరాటయోధుడు ఆదివాసి హక్కులకై సంస్కృతి సంప్రదాయాల రక్షణకై బ్రిటిష్ వారితో సాయుధ పోరాటం నడిపిన ఆదివాసి పోరాట వీరుడు బిర్సా ముండా 126వ వర్ధంతి కార్యక్రమాన్ని మడగూడెం గ్రామంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకటరత్నం మరియు గ్రామ సర్పంచ్ ఈసం సురేష్ గ్రామస్తుల ఆధ్వర్యంలో బిర్సా ముండా విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వెంకటరత్నం మాట్లాడుతూ ఆదివాసులపై జరుగుతున్న భూస్వామ్య దోపిడీ మతమార్పిడికి వ్యతిరేకంగా బ్రిటిష్ వారితో పోరాటాలు సాధించిన వీరుడు బిర్సా ముండా అటవీపై పూర్తి హక్కు ఆదివాసులదేనని తెగించి పోరాడారు బిర్సా పోరాటం ఆదివాసులకు ఆదర్శమని తెలిపారు. సర్పంచ్ ఈసం సురేష్ మాట్లాడుతూ బిర్సా ముండా గిరిజనుల హృదయాలలో చిరకాలం నిలిచి ఉంటారని బిర్స ముండా 1899-1900 లో ఉల్గులాన్ తిరుగుబాటుకు నాయకత్వం వహించి బ్రిటిష్ పాలకులకు సవాల్ విసిరారు అని 1900 సంవత్సరంలో అరెస్టయ్యారని ఆయన జీవితం కేవలం 26 ఏళ్లు కానీ ఆయన స్ఫూర్తి 126 ఏళ్ల తర్వాత కూడా సజీవంగా ఉందన్నారు. బిర్సా ముండా 1900 సంవత్సరంలో అరెస్టయి జూన్ 9న జైల్లో మరణించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యాప కృష్ణ భూపేష్ రవి తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి కారిడార్ ఫ్లైఓవర్‌కు రూ.960 కోట్లు మంజూరు

**సీఎం రేవంత్ రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు కు పాలాభిషేకం నిర్వహించారు**

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ 09**



ఈరోజు మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్‌నగర్ 182వ డివిజన్ పరిధిలోని ఉత్తమ్‌నగర్‌లో కారిడార్ ఫ్లైఓవర్‌కు రూ.960 కోట్ల నిధులు మంజూరు చేసిన సందర్భంగా ఆనందోత్సాహాల మధ్య పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ, ఉత్తమ్‌నగర్ నుండి మారేడ్పల్లి, లాల్‌బజార్, జేబీఎస్, ఆర్మీ రోడ్ల వరకు ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా ఈ కారిడార్ ఫ్లైఓవర్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయడంలో కృషి చేసిన తమ ప్రియతమ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు కు, అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ పాలాభిషేకం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డీసీసీ కార్యదర్శులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, మైనారిటీ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని వారు తెలిపారు.

## బాలాజీనగర్ లో జరిగిన ఉచిత బేస్ బాల్ శిబిరం

**సహకరించిన మౌనిక, గ్రామ సర్పంచ్ కి ధన్యవాదాలు**



**జనసముద్రంన్యూస్, పీఏపల్లి మండలం, నల్గొండ జిల్లా, జూన్ 9 ;**

బాలాజీ నగర్ గ్రామంలో బేస్బాల్ శిక్షణ శిబిరం ప్రారంభించి ఎంతో మంది పిల్లలకు ఆటను నేర్పించిన మౌనిక, గ్రామ సర్పంచ్ కిషన్, అదేవిధంగా గ్రామ పెద్దలకు యువకులకు అందరికీ పేరుపేరునా తెలియజేశారు. మంగళవారం ఆట ముగింపు సందర్భంగా గ్రామ సర్పంచ్ కృష్ణ కి,మాజీ ఎంపీటీసీ సంగు నాయక్ కి, మాజీ ఉప సర్పంచ్ శ్రీ రాం నాయక్ కి, వార్డు మెంబర్స్ రవి నాయక్, హతిరం నాయక్ కి, అదేవిధంగా గ్రామ నాయకులు లక్ష్మణ్ నాయక్, సక్రు నాయక్, యువ నాయకులు రాజు, రామకృష్ణ, కృష్ణ కి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

## న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్

**37 మంది విద్యార్థులు ఎంపిక**

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, జూన్ 9;**



మాచర్ల పట్టణ సమీపంలోని న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 9వ తేదీన మంగళవారం రోజు క్యాంపస్ డ్రైవ్ ఇంటర్వ్యూ నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ క్యాంపస్ డ్రైవ్ లో టీవీఎస్ బ్రేక్స్ కంపెనీకి నూటన్స్ ఇంజనీరింగ్ కళాశాల నుంచి 37 మంది విద్యార్థిని విద్యార్థులు సెలెక్ట్ అయ్యారని తెలియజేశారు. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలలో సెలెక్ట్ అయిన విద్యార్థినీ విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి అభినందించారు, అలాగే విద్యార్థిని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నరసింహారావు, వైస్ ప్రిన్సిపాల్ బి.నరసింహారావు, టిపిఓ వై.వి.రాజారెడ్డి కళాశాల సిబ్బంది మరియు అధ్యాపక బృందం అభినందించడం జరిగిందని తెలియజేశారు.

## వీధిలైట్ల ప్రారంభోత్సవం

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**



స్వర్గీయ దుర్గపురం పర్వతాలు.జ్ఞాపకార్థంగా, వారి కుమారుడు దుర్గపురం సురేష్.మంగళపల్లి గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారంగా గ్రామ గేటు నుండి ఊరి వరకు నూతన ఎల్.ఈ.డి. వీధి దీపాలను ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజలకు మరింత సౌకర్యాన్ని, రాత్రి వేళల్లో భద్రతను కల్పించనుంది.

ఈ నూతన వీధి దీపాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజ్. హాజరై దీపాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు గ్రామాభివృద్ధి కోసం దాతలు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు.

గ్రామ ప్రజలు, యువత మరియు స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని దుర్గపురం కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆమనగల్ మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్. సర్పంచ్ మౌనిక శివ.ఉపసర్పంచ్ శ్రీనివాస్.కాసుల వేంకటేష్. బిజెపి మండల అధ్యక్షుడు శ్రీనివాస్. బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల గ్రామ నాయకులు, వార్డు సభ్యులు,
గ్రామ ప్రజలు, తదితరులు పాల్గోన్నారు

## టెట్ పరీక్ష హాల్ టికెట్లు విడుదల

**నిరుద్యోగ అభ్యర్థుల సౌకర్యార్థం దగ్గరి ప్రాంతంలోనే పరీక్షా కేంద్రాల ఏర్పాటు.**

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 9 జూన్**



TELANGANA TEACHER ELIGIBILITY TEST (TGTET - JUNE - 2026)
Department of School Education, Telangana, Hyderabad.

Hall Ticket

| Appearing for | | Test Date & Time |
|---|---|---|
| Paper-I(Classes I to V) | QP Medium - English/Telugu | 16th June 2026 2:00 PM - 4:30 PM |

| Test Center | |
|---|---|
| Paper-I(Classes I to V) | 2246-Kamala Institute of Technology & Science, Singapur Village, Huzurabad Mandal, Karimnagar District,Karimnagar,Telangana-505468 |

| | |
|---|---|
| Journal Number | JN260416102738 |
| Applicant's Name | MAREPALLI CHITTIBABU |
| Gender | Male |
| Date of Birth | 05/06/1979 |
| Community | SC-Group-II |
| PH Category | No |
| Language-I Choosen for Paper-I | Telugu |
| Father's Name | POCHALU |
| Mother's Name | SURAMMA |
| Address for Communication | 2-7-54/A/18/31/A MARUTHI NAGAR JAMMIKUNTA, KARIMNAGAR, JAMMIKUNTA, TELANGANA, 505122 |
| Local District | KARIMNAGAR |

HallTicket Number : 2661101012384

Convenor, TG TET

Important Instructions to the Applicant





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 9 వ తేదీ నుండి టెట్ హాల్ టికెట్లు అందుబాటులోకి తీసుకువచ్చింది.నిరుద్యోగ అభ్యర్థులతో పాటు ఇన్ సర్వీస్ టీచర్లు టెట్ హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకునే ప్రయత్నంలో ఉన్నారు. నిరుద్యోగులకు అందుబాటులోనే పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడంతో ఆర్థిక భారం లేకుండా పరీక్షా కేంద్రాలను అందుబాటులోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. జమ్మికుంట మండలంలోని నిరుద్యోగ అభ్యర్థులకుహుజూరాబాద్ ఆవాస ప్రాంతంలోని సింగపూర్ కళాశాలలో పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లు జరిపాయి. ఈనెల 16వ తేదీ నుండి డెడ్ పరీక్షలు నిర్వహిస్తున్న విషయం విధితమే. ఇటీవలనే సుప్రీంకోర్టు టెట్ పరీక్ష పాస్ తప్పనిసరి చేయడంతో ఇన్ సర్వీస్ టీచర్లు కూడా టెట్ పరీక్ష కు హాజరయ్యేందుకు పరీక్ష లో ఉత్తీర్ణత సాధించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

## వివాదాస్పద సన్నివేశాలు తొలగించాం

# పెద్ది డైరెక్టర్ బుచ్చిబాబు వెల్లడి

'పెద్ది'లో వివాదాస్పదమైన సన్నివేశాలను తొలగించినట్లు దర్శకుడు బుచ్చిబాబు వెల్లడించారు. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లతో దూసుకుపోతున్నప్పటికీ ఇందులోని కొన్ని సన్నివేశాలపై సోషల్ మీడియాలో విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇటీవల క్షమాపణలు చెప్పిన బుచ్చిబాబు ఆయా సన్నివేశాలను తొలగిస్తామని చెప్పారు. వాటిని తొలగించినట్లు తాజాగా తెలిపారు. ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దీనిపై వివరణ ఇచ్చారు. 'చాలా మంది ఇలాంటి మంచి కథలో జాన్వీ కపూర్ ట్రాక్‌ను తప్పుగా అర్థం చేసుకున్నారు. సినిమాకు ఆ పాత్ర అనవసరమని కామెంట్ చేశారు. నా గత సినిమాతో (ఉప్పెన) పోలిస్తే 'పెద్ది' కథను నేను పూర్తి భిన్నంగా రాసుకున్నా. కొండల ప్రాంతంలో మారుమూల గ్రామం నుంచి వచ్చిన వ్యక్తి పెద్ది. మొదట అతడిలో మొరటుతనాన్ని చూపించి.. సినిమా చివరిలో దాన్ని సరిదిద్దాలని భావించాను. అతడు పెరిగిన వాతావరణం వల్ల అలా ఉన్నాడని.. అతడు మారడానికి అమ్మాయి ప్రేమ కూడా ఓ కారణం కావాలని ఆమె పాత్రను రాశాను. అయితే, స్క్రీన్‌ప్లేలో కొన్ని సన్నివేశాలు అపార్థానికి దారితీశాయి. దీంతో అందరూ ఆ పాత్రను తప్పుగా అర్థం చేసుకున్నారు. విడుదల అనంతరం వచ్చిన విమర్శలను మేం పరిగణనలోకి తీసుకున్నాం. ఆ సన్నివేశాలను గుర్తించి సినిమా నుంచి తొలగించాం అని బుచ్చిబాబు వివరించారు.






స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమాలో పెద్దిగా రామ్ చరణ్ తన నటనతో మెప్పించారు. ఆయనకు జోడీగా జాన్వీకపూర్ అచ్చియమ్మ పాత్రలో కనిపించారు. ఆమె పాత్రను గ్లామర్‌కే పరిమితం చేశారని పరిచయ సన్నివేశాల్లోనూ ఆమెను చూపిన విధానంపై విమర్శలు వచ్చాయి. ఈ వివాదం పక్కన పెడితే జూన్ 4న విడుదలైన ఈ చిత్రం ఇప్పటి వరకూ రూ. 315 కోట్లు రాబట్టింది. అయితే, ఈ సినిమాలో జాన్వీ కపూర్ సీన్స్ తో పాటు సెకండాఫ్ లో కొన్ని పాత్రల ఎండింగ్ సరిగా లేదని కొద్దీ రోజులుగా విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రేక్షకుల ఫీడ్‌బ్యాక్ ఆధారంగా చిత్ర బృందం ఈ సినిమాలో కొన్ని కీలక మార్పులు చేయబోతున్నారు. తాజా సమాచారం ప్రకారం.. 'పెద్ది' సినిమా లెంత్, అలాగే కొన్ని సీన్స్ విషయంలో వస్తున్న మిశ్రమ స్పందనను దృష్టిలో ఉంచుకుని మేకర్స్ కొన్ని సీన్లను డిలీట్ చేసి, మరికొన్ని కొత్త సీన్లను జత చేయాలని నిర్ణయించారు. ముఖ్యంగా సెకండాఫ్ లో కన్నడ సూపర్ స్టార్ శివరాజ్‌కుమార్ పోషించిన 'గౌరినాయుడు' ఎ÷-లాష్‌బ్యాక్ సీన్స్‌ను కొన్నింటిని తొలగించనున్నారట. ఈ సీన్స్ సినిమా ఎ÷-లోను కాస్త నెమ్మదించేలా ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తమవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అభిమానులకు సర్ప్రైజ్ ఇస్తూ రామ్ చరణ్, జగపతి బాబుల మధ్య ఉండే మరికొన్ని కీలకమైన సీన్లను యాడ్ చేయబోతున్నారట. ఈ మార్పులన్నింటినీ పూర్తి చేసిన తర్వాత చిత్ర యూనిట్ ఈ కొత్త వర్షన్‌ను మళ్లీ సెన్సార్ చేసి థియేటర్లలో పాత వర్షన్ ను తీసేసి, ఈ కొత్త వెర్షన్‌ను అప్‌లోడ్ చేయనున్నారు. ఈ సరికొత్త మార్పులతో ఫుట్ ఫాల్స్ పెరుగుతాయని టీమ్ భావిస్తోంది.




## కింగ్ నారార్జున వందో మూవీ

### సైలెంట్‌గా షూటింగ్ పూర్తి చేస్తున్న చిత్ర బృందం

టాలీవుడ్ కింగ్ నాగార్జున నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన 100వ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి. 'కింగ్ 100', 'లాటరీ కింగ్' అనే వర్కింగ్ టైటిల్స్‌తో ప్రచారంలో ఉన్న ఈ మైల్‌స్టోన్ చిత్రానికి రా.కార్తీక్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ సైలెంట్‌గా దూసుకుపోతోంది. అంతేకాదు.. షూటింగ్ దాదాపుగా చివరి దశకు చేరుకున్నట్టుగా టాక్. త్వరలోనే చిత్రీకరణ మొత్తాన్ని పూర్తి చేసి, పోస్ట్ ప్రొడక్షన్ పనుల పై ఫోకస్ చేసేందుకు చిత్ర యూనిట్ ఎ÷-లాన్ చేస్తోందట. మరోవైపు మ్యూజిక్ వర్క్ కూడా శరవేగంగా జరుగుతోందట. వచ్చే నెలలోనే ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేసే ఆలోచనలో కూడా ఉన్నారట. అంతేకాదు.. అన్ని అనుకున్నట్టుగా జరిగితే ఈ ల్యాండ్‌మార్క్ మూవీని 2026 దసరా పండుగ కానుకగా థియేటర్లలోకి తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారట. కానీ, ఇప్పటి వరకు అఫీషియల్ అనౌన్స్మెంట్ మాత్రం రాలేదు. అసలు ఈ సినిమా టైటిల్ ఏంటి? నాగార్జున లుక్ ఎలా ఉంటుంది? అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు అభిమానులు. కానీ, కింగ్ ఈసారి అదిరిపోయే సర్ప్రైజ్ ఇచ్చే ఆలోచనలో ఉన్నట్టుగా తెలుస్తోంది. ఈ చిత్రంలో నాగార్జునకు జోడీగా సీనియర్ స్టార్ హీరోయిన్ టబు కీలక పాత్ర పోషిస్తుండగా.. యాక్షన్, డ్రామా, ఎమోషన్స్ కలిపి తెరకెక్కిస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ మరియు టైటిల్ టీజర్‌ను మేకర్స్ అఫీషియల్‌గా అనౌన్స్ చేసే ఛాన్స్ ఉంది. మరి కింగ్ 100తో నాగార్జున ఎలా

## దేశ విభజన ఆధారంగా ..

## బట్వారా 1947

బాలీవుడ్ యాక్షన్ స్టార్ సన్నీ డియోల్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ హిస్టారికల్ డ్రామా చిత్రం నుంచి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఇప్పటివరకు 'లాహోర్ 1947' అనే వర్కింగ్ టైటిల్‌తో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా పేరును అధికారికంగా 'బట్వారా 1947' గా మారుస్తూ చిత్రబృందం సరికొత్త మోషన్ పోస్టర్‌ను విడుదల చేసింది. దేశ విభజన నాటి భయానక పరిస్థితులు, ద్వేషం మధ్య ఒక వ్యక్తి చూపించిన అసాధారణ ధైర్యం నేపథ్యంలో సాగే ఈ భావోద్వేగభరితమైన చిత్రాన్ని స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా 2026, ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. గతంలో 'ఘాయల్', 'దామిని', 'ఘాతక్' వంటి ఇండస్ట్రీ హిట్లను అందించిన స్టార్ డైరెక్టర్ రాజ్‌కుమార్ సంతోషి, సన్నీ డియోల్ కాంబినేషన్‌లో చాలా ఏళ్ల తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన 'ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్' బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండటం విశేషం. ఈ చిత్రంలో సన్నీ డియోల్ సరసన సీనియర్ స్టార్ హీరోయిన్ ప్రీతి జింతా నటిస్తుండగా, శబానా అజ్మీ, అలీ ఫజల్, కరణ్ డియోల్, కనికా కపూర్, సర్గమ్ సింగ్, ఖుషీ హాజారే కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ గ్రహీత ఎ.ఆర్.రెహమాన్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు.







## విడుదలకు రెడీ అవుతున్న అఖిల్ లెనిన్

అక్కినేని యువ హీరో అఖిల్ నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ అండ్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్ 'లెనిన్'. 'వినరో భాగ్యము విష్ణుకథ' ఫేమ్ మురళి కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు మనం ఎంటర్‌ప్రైజెస్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ ఊరమాస్ గ్రామీణ ప్రేమకథా చిత్రం జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రాబోతోంది. టీజర్, సాంగ్స్ రిలీజ్ అయ్యాక ఈ సినిమాపై ట్రేడ్ వర్గాల్లో అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా ప్రీ-రిలీజ్ థియేట్రికల్ బిజినెస్ సర్కిల్స్‌లో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ బిజినెస్ క్లోజ్ అయినట్లు టాక్. రాయలసీమ మినహాయించి మిగిలిన ఆంధ్ర రీజియన్ థియేట్రికల్ హక్కులు దాదాపు రూ. 9 కోట్ల రేషియోలో క్లోజ్ అయింది. అఖిల్ గత చిత్రం ఏజెంట్ బిగ్గెస్ట్ డిజాస్టరా అయినా కూడా 'లెనిన్' స్జబెక్ట్ మరియు ప్రోమోస్ లోని మాస్ అప్పీల్ చూసి బయ్యర్లు ఈ స్థాయి మొత్తాన్ని పెట్టడానికి ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది.ఈ చిత్రంలో అఖిల్ సరికొత్త రఫ్ అండ్ రస్టిక్ లుక్‌లో కనిపిస్తుండగా, ఆయనకు జోడీగా క్రేజీ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే నటిస్తోంది. థమన్ అందిస్తున్న మ్యూజిక్ సినిమాకు పెద్ద ప్లస్ కానుంది. ఈ సినిమాతో అఖిల్ బాక్సాఫీస్ వద్ద సాలిడ్ కంబ్యాక్ ఇవ్వడం ఖాయమని అక్కినేని అభిమానులు నమ్మకంగా ఉన్నారు. ఆంధ్ర ఏరియాలోనే 9 కోట్ల రేషియోలో బిజినెస్ కదా రాయలసీమ మంచి రేట్ వచ్చే అవకాశం ఉంది. ఇక నైజాంలో అన్నపూర్ణ సొంత డిస్ట్రిబ్యూషన్ పైనే రిలీజ్ చేసే అవకాశం ఉంది.

## రష్మికకేనా ఆ అవకాశం?

ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసురాలు ఎం.ఎస్.సుబ్బులక్ష్మి జీవిత కథని తెరపైకి తీసుకురాబోతున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. దీనికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించనున్నారట. ఈ బయోపిక్‌లో నటించడానికి మొదట సాయిపల్లవి, రుక్మిణీ వసంత్ లాంటి పలువురు తారల పేర్లు వినిపించాయి. తాజాగా ఈ కథ రష్మిక వద్దకు వెళ్లినట్లు తెలుస్తోంది. ఆమెతో కథా చర్చలు పూర్తయినట్టు సమాచారం. ఎంఎస్ సుబ్బులక్ష్మి పాత్ర కోసం ఆమె.. ఇప్పటికే లుక్ టెస్ట్ కూడా చేయించుకున్నారంటూ వార్తలు వస్తున్నాయి. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ప్రస్తుతం రష్మిక ఖాతాలో 'మైసా', 'రణబాలి', 'కాక్‌టెయిల్ 2' తదితర చిత్రాలున్నాయి.





## రామ్‌చరణ్ నటన మైండ్ బ్లోయింగ్

### జగపతి బాబు పాత్ర అద్భుతంగా ఉంది పెద్దిపై బన్నీ ప్రశంసలు

వివాదాల నడుమ బాక్సాఫీస్ దగ్గర దూసుకుపోతున్న 'పెద్ది'పై ప్రశంసలు కూడా పెద్ద ఎత్తున విన్పిస్తున్నాయి. ఇలాంటి టైమ్ లో అల్లు అర్జున్ చేసిన పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో రచ్చ చేస్తోంది. సినిమా విడుదలై ప్రేక్షకుల నుంచి స్పందన వస్తున్న వేళ, స్వయంగా సినిమా చూసిన బన్నీ తన అభిప్రాయాన్ని పంచుకోవడం ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది. 'పెద్ది' చూసిన తర్వాత రామ్ చరణ్ నటన గురించి అల్లు అర్జున్ చేసిన వ్యాఖ్యలు మెగా అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. బన్నీ తన పోస్ట్ లో చరణ్ పర్ఫార్మెన్స్ మైండ్ బ్లోయింగ్ గా ఉందని చెప్పారు, అలాగే చెర్రీ పెద్ది పాత్రలో ఇంటెన్స్ గా, సహజంగా, అద్భుతమైన ఫిజికల్ ట్రాన్స్ఫర్మేషన్ తో ఆకట్టుకున్నాడని, డ్యాన్స్ లో కనిపించిన గ్రేస్ అన్నీ కలిసి ఒక పూర్తి స్థాయి నటుడిగా చరణ్ ను మరోసారి నిరూపించాయని పేర్కొన్నారు. ప్రతి అంశంలోనూ చరణ్ అద్భుతంగా రాణించాడని, ప్రస్తుతం అతడికి వస్తున్న ప్రశంసల్లో ప్రతి ఒక్కటి అతడు సంపాదించుకున్నవేనని చెప్పారు. తన సోదరుడి విజయాన్ని చూసి గర్వంగా ఉందని కూడా అల్లు అర్జున్ పేర్కొన్నారు. సినిమాలో కీలక పాత్ర పోషించిన జగపతి బాబు గురించి కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన నటన బలంగా నిలిచిందని చెప్పారు. అలాగే జాన్వీ కపూర్ తో పాటు మిగతా నటీనటులందరికీ అభినందనలు తెలియజేశారు. తెరపై కనిపించే నటీనటులే కాదు, సినిమా కోసం కష్టపడిన టెక్నీషియన్స్, నిర్మాతలు కూడా ప్రశంసలకు అర్హులని చెప్పారు. అయితే అల్లు అర్జున్ పోస్ట్ లో మరో ముఖ్యమైన అంశం దర్శకుడు బుచ్చిబాబు సానాపై చేసిన ప్రశంసలు. ప్రతి పాత్రను ఎలివేట్ చేస్తూనే రామ్ చరణ్ పాత్రను మరింత ఎత్తుకు తీసుకెళ్లినందుకు దర్శకుడికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఒక హీరోని మాత్రమే కాకుండా మొత్తం కథలోని పాత్రలన్నింటినీ బలంగా నిలబెట్టడం దర్శకుడి విజయమని ఆయన సందేశం ద్వారా స్పష్టమైంది. సాధారణంగా అభిమానుల మధ్య పోలికలు, ఫ్యాన్ వార్స్ ఎక్కువగా కన్పిస్తాయి. కానీ ఒక స్టార్ హీరో మరో స్టార్ హీరో పనితీరును ఇంత ఓపెన్ గా ప్రశంసించడం అరుదుగా జరుగుతుంది. అందుకే అల్లు అర్జున్ పోస్ట్ ఇప్పుడు వైరల్ గా మారింది.

## అందుకే నిర్మాతగా మారాను: నాగచైతన్య

కథానాయకుడు నాగచైతన్య 'దూత' సిరీస్‌తో ఓటీటీ రంగప్రవేశం చేసి హిట్‌ను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సిరీస్ విడుదలై ఘన విజయం సాధించింది. మూడేళ్ల తర్వాత దీనికి కొనసాగింపుగా ఇప్పుడు 'దూత 2' పట్టాలెక్కింది. నాగ చైతన్య ఈసారి నిర్మాణ బాధ్యతల్ని కూడా నిర్వర్తించనున్నారు. తాజాగా ఈ సిరీస్ గురించి ఆయన మాట్లాడారు.

ఈ ప్రాజెక్ట్ అంటే తనకు ఎంతో ఇష్టమని.. నటనకు మించి ఏదైనా చేయాలని అనిపించిందని చైతన్య చెప్పారు. అందుకే నిర్మాతగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. ఏదైనా పనిలో పూర్తిగా లీనమైనప్పుడు, దాన్ని



మనస్ఫూర్తిగా ఆస్వాదిస్తామని ఆ అభిరుచే తనను 'దూత 2' సిరీస్‌కు నిర్మాతగా కూడా తనవంతు సహకారం అందించేలా ప్రోత్సహించిందన్నారు. దర్శకుడు విక్రమ్ కుమార్, నిర్మాత శరత్ మారర్‌లతో తనకు మంచి అనుబంధం ఉందన్నారు.

**'దూత 2'లో భూమిక..**

ఇటీవల ఈ వెబ్‌సిరీస్ పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సిరీస్‌లో నటి భూమిక కీలక పాత్రలో కనిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. గతంలో నాగచైతన్య నటించిన 'సవ్యసాచి'లో భూమిక కనిపించారు. ఒకవేళ ఈ వార్తలు నిజమైతే ఇది వీరి రెండో ప్రాజెక్ట్ అవుతుంది. దీనిపై అధికారిక సమాచారం కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# దేవులపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం



**జనసముద్రం న్యూస్ చింతలపూడి కాంసెన్సీ రిపోర్టర్**

జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా: వికలాంగుల హక్కుల జాతీయ వేదిక - ఎన్.పి.ఆర్.డి సంఘం ఆధ్వర్యంలో ఈరోజు జంగారెడ్డిగూడెం మండలం దేవులపల్లి గ్రామంలోని చర్చి ప్రాంగణంలో విజన్ స్ప్రింగ్ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది.

ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. దగ్గర చూపు, దూరం చూపు సమస్యలు, తలనొప్పితో బాధపడుతున్న వారికి ప్రత్యేక పరీక్షలు చేసి అవసరమైన వారికి అతి తక్కువ ధరకే కళ్ళజోళ్ళు అందజేశారు.

ఈ సందర్భంగా ఎన్.పి.ఆర్.డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఎస్కే సుభాషిని మాట్లాడుతూ "వికలాంగులు, పేద ప్రజలు డబ్బులేక కంటి చికిత్స చేయించుకోలేక ఇబ్బంది పడుతున్నారు. అలాంటి వారికి ఉపయోగపడేలా విజన్ స్ప్రింగ్ సంస్థ సహకారంతో ఈ ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేశాం. గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని అన్నారు.

కంటి వైద్య నిపుణులు డాక్టర్ శివకుమార్ శిబిరానికి వచ్చిన వారందరికీ కంటి పరీక్షలు చేసి సూచనలు, సలహాలు ఇచ్చారు. వందలాది మంది గ్రామస్తులు ఈ శిబిరంలో పాల్గొని లబ్ధి పొందారు.

ఈ కార్యక్రమంలో ఎన్.పి.ఆర్.డి నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు చాబత్తుల బోసు వికలాంగుల సంఘ నాయకులు వినోద్ . రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్కే సుభాషిని జిల్లా అధ్యక్షురాలు, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక - ఎన్.పి.ఆర్.డి

# తహసిల్దార్ కార్యాలయం లో ప్రధాని మోడీ ఫోటో ఆవిష్కరణ





**లక్కీరెడ్డిపల్లిలో జనసముద్రం న్యూస్ జూన్ 9**

భారత ప్రధాని గా 12 సంవత్సరాలు అత్యధిక పదవీ కాలం విధులు నిర్వహిస్తున్న శుభ సందర్భంగా నరేంద్ర మోడీ చిత్రపటాన్ని లక్కిరెడ్డిపల్లి బిజెపి నాయకుడు కొర్లకుంట కృష్ణ, మండల మాజీ అధ్యక్షులు కె జయచంద్ర నాయుడు, ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అత్యధిక పదవి కాలం లో దేశ ప్రజలకు ఉన్నతమైన సేవలు అందిస్తు మన రాష్ట్రానికి అత్యధిక రుణాలు అత్యధిక నిధులు కేటాయించి ఆంధ్రప్రదేశ్ ను ఉన్నత స్థాయిలో నిలపడానికి సహకరిస్తున్న నరేంద్ర మోడీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బీజేపీ మండల ఇన్చార్జి బాలాజీ యాదవ్, బుర్ర రాజశేఖర్ రెడ్డి( రాయచోటి అధ్యక్షులు) జయచంద్ర నాయుడు మార్కెట్ కమిటీ చైర్మన్ షఫీనాయక్,మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి,బిసి నాయకులు విజయభాస్కర్,యమనల విశ్వనాథ్ ( విహెపి )మాజీ సర్పంచులు కేశవయ్య, లక్ష్మీనారాయణ, మైనారిటీ నాయకులు,పఠాన్ సాదుల్లఖాన్, ముక్తియార్, బీజేపీ నాయకులు చెంచర్ల ఆంజనేయులు, మసూద్, అన్వర్ డీలర్, జయచంద్రనాయుడు చంద్ర నాయుడు, బుజ్జి టైలర్, పి రామచంద్ర ( ఎల్ఐసి) కే లక్ష్మీనారాయణ, మొదలగు వారు పాల్గొన్నారు

# ఆచార్య ఎన్.జి రంగా వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం, జూన్ 9;**

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, ప్రపంచ రైతాంగ నేత, పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత ఆచార్య ఎన్జీ. రంగా వర్ధంతి సందర్భంగా అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నవులూరి శివారెడ్డి ఎన్జీ రంగా కు ఘన నివాళులు అర్పించారు.



# విశాఖ స్టీల్ ప్లాంట్ అగ్నిప్రమాదంపై ఆప్ నేతల ఆందోళన



**పులిమల రూబెన్,**
**ఆమ్ ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కన్వీనర్.**

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, జూన్ 9 ;**

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్లో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదానికి భద్రతా ప్రమాణాల అమలులో నిర్లక్ష్యం,క్రమానుగత తనిఖీలు లేకపోవడం మరియు సరైన నిర్వహణ జరగకపోవడమే ప్రధాన కారణాలయ్యుండొ చ్చని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నేతలు పులిమల రూబెన్, తండా ఖాసీంపీరా,గంధం యలమందరెడ్డి,తోట శ్రీనివాసరావు,మంద కాంతారావు, దూపాటి అబ్రహం, అమృత పూడి ప్రసాదు వేముల ప్రసాదు మొదలగువారు ఆరోపించారు.

ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడిన వారికి 50 లక్షలు రూపాయలు, స్వల్ప గాయాల పాలైన వారికి 25 లక్షలు రూపాయలు పరిహారంగా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ప్లాంట్లో ప్రస్తుతం ఉపయోగిస్తున్న పాతబడిన యంత్రాలను తొలగించి, ఆధునిక సాంకేతికతతో కూడిన కొత్త పరికరాలను ఏర్పాటు చేయాలని కోరారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటికరించాలన్న సంకల్పం దృఢంగా ఉండడం వల్లే ఆధునీకరించడం లేదని, అందువల్లనే ఇటువంటి భారీ ప్రమాదాలు జరగడానికి పరిస్థితులు దారితీస్తున్నాయని, పరిశ్రమలను ప్రైవేటీకరించడంపై చూపుతున్న శ్రద్ధ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వాటి ఆధునీకరణపై చూపడం లేదని, ఆంధ్ర రాష్ట్రానికి గుండెకాయ లాంటి అతిపెద్ద భారీ పరిశ్రమపై నిర్లక్ష్యాన్ని రాష్ట్ర ప్రజలంతా నిరసించాలని కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్ తరాలకు బంగారు బాతు గుడ్డు లాంటిది. కాబట్టి దాన్ని బ్రతికించుకునే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, చూపాలని వారు సూచించారు. సోమవారం నిర్వహించిన ఒక సమావేశంలో జిల్లా కన్వీనర్ పులిమల రూబెన్ మాట్లాడుతూ.. ఈ డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా నిరంతర పర్యవేక్షణతో పాటు భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయడానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రమాదానికి గల అసలు కారణాలపై సమగ్ర విచారణ జరిపి కారణాలను వెలికి తీయాలని కూడా ఆమ్ ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కన్వీనర్ పులిమల రూబెన్, ఆప్ నాయకులు డిమాండ్ చేశారు.

# విద్యే సమాజ మార్పుకు అత్యంత శక్తివంతమైన ఆయుధం

- రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్
- విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం స్నాతకోత్సవ సభలో గవర్నర్

**నెల్లూరు, జూన్ 09 : జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ప్రపంచాన్ని మార్చడానికి ఉపయోగించగల అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య" అని నెల్సన్ మండేలా చెప్పిన సందేశాన్ని గుర్తుచేస్తూ, విద్యార్థులు తమ విద్యను వ్యక్తిగత అభివృద్ధికే కాకుండా సమాజ శ్రేయస్సుకు వినియోగించాలని రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయాల ఛాన్సలర్ ఎస్. అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు.

మంగళవారంవిక్రమసింహపురి విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 10, 11, 12వ స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా డా. కె.ఐ. వరప్రసాద్ రెడ్డి, ప్రొఫెసర్ గోబర్ధన్ దాస్, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్‌లకు విశ్వవిద్యాలయం ప్రదానం చేసిన గౌరవ డాక్టరేట్లపై అభినందనలు తెలిపారు. అలాగే డిగ్రీలు, పీజీ పట్టాలు, పీహెచ్‌డీలు మరియు స్వర్ణ పతకాలు అందుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం గత పదిహేడు సంవత్సరాలుగా నాణ్యమైన విద్య, పరిశోధన, సామాజిక సేవల ద్వారా విశేష ప్రగతి సాధించిందని గవర్నర్ ప్రశంసించారు. విశ్వవిద్యాలయం ఇటీవల నాక్ ( ఎన్ ఎ ఎ సి ) నుంచి 3.23 సీజీపీఏతో ఏ గ్రేడ్ పొందడం గర్వకారణమన్నారు. ఈ విజయంతో జాతీయ స్థాయిలో మరింత ఉన్నత స్థానాలను సాధించే సామర్థ్యం విశ్వవిద్యాలయానికి ఉందని పేర్కొన్నారు.



ప్రధాన మంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్ ( పిఎం ఉష)కిందరూ.20 కోట్ల నిధులు మంజూరుకావడం, డీప్ ఓషన్ మిషన్ కార్యక్రమం కింద మెరైన్ బయాలజీ విభాగానికి రూ.4.12 కోట్ల గ్రాంట్ లభించడం విశ్వవిద్యాలయ అభివృద్ధికి కొత్త అవకాశాలను తెరిచిందన్నారు. ఈ నిధుల ద్వారా పరిశోధన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ విద్య మరియు విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు.

విశ్వవిద్యాలయం చేపడుతున్న జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్ ) కార్యక్రమాలు, గ్రామీణాభివృద్ధి, కమ్యూనిటీ డెవలప్‌మెంట్, కాలేజ్-టు-విలేజ్, ల్యాబ్-టు-ల్యాండ్ వంటి కార్యక్రమాలనుగవర్నర్ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల్లోసామాజికబాధ్యతను పెంపొందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.

ప్రస్తుత కాలంలో డిజిటల్ పరివర్తన, కృత్రిమ మేధస్సు ( ఏ వన్ ) ప్రాధాన్యం రోజురోజుకు పెరుగుతోందని పేర్కొన్న గవర్నర్, ఉన్నత విద్యాసంస్థలు సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించి విద్యార్థులను భవిష్యత్ సవాళ్లకు సిద్ధం చేయాలని సూచించారు.

గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్య అందుబాటులోకి రావాలంటే డిజిటల్ విద్యను విస్తృతంగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు.

విద్యార్థులు తమ వృత్తి జీవితంలో కమ్యూనికేషన్ నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాస నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను నిరంతరం పెంపొందించుకోవాలని సూచించారు. కరుణ, నిజాయితీ, వినయం, పరస్పర గౌరవం వంటి విలువలను జీవితాంతం పాటించాలని పిలుపునిచ్చారు.

భారతరత్న డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం సందేశాన్ని గుర్తుచేస్తూ ప్రపంచానికి మీ అత్యుత్తమ కృషిని అందించండి. అప్పుడు ప్రపంచం కూడా మీకు అత్యుత్తమ అవకాశాలు, గుర్తింపు, విజయాలను తిరిగి అందిస్తుంది అని పేర్కొన్నారు. యువత పెద్ద కలలు కనాలని, పట్టుదలతో కృషి చేస్తేఏ లక్ష్యాన్నైనా సాధించగలరని ప్రోత్సహించారు.

విశ్వవిద్యాలయం చేపడుతున్న "గో గ్రీన్" కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ చర్యలు, సౌరశక్తి వినియోగం, స్మార్ట్ తరగతి గదులు, ఆర్ ఎఫ్ ఐ డి ఆధారిత గ్రంథాలయ సేవలు వంటి కార్యక్రమాలను గవర్నర్ ప్రశంసించారు. విద్యా రంగం మరియు పరిశ్రమల మధ్య సహకారాన్ని పెంపొందించే వర్క్‌షాప్‌లు, సెమినార్లు, సదస్సులు నిర్వహించడం అభినందనీయమన్నారు.

చివరిగా పట్టభద్రులందరికీ మరోసారి శు భాకాంక్షలు తెలియజేస్తూ, వారు తమ జ్ఞానం, నైపుణ్యాలను సమాజ శ్రేయస్సు కోసం వినియోగించి దేశ అభివృద్ధికి తోడ్పడాలని గవర్నర్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్కు ఘన స్వాగతం

**నెల్లూరు, జూన్ 9 : జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం 10, 11, 12వ స్నాతకోత్సవ (కాన్వొకేషన్) కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ మంగళవారం నెల్లూరుకు విచ్చేశారు.

ఈ సందర్భంగా ఉదయం 11.15 గంటలకు నెల్లూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్ హెలీపాడ్‌కు చేరుకున్న రాష్ట్ర గవర్నర్‌కు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఘన స్వాగతం పలికారు.

గవర్నర్‌కు స్వాగతం పలికిన వారిలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఇన్‌చార్జి ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నెల్లూరు నగర మేయర్ సుజాత, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్





ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ డా. సునీత, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ తదితరులు ఉన్నారు.

అనంతరం కనుపర్తిపాడు వి.పి.ఆర్. కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 2.10 గంటలకు నెల్లూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్ హెలీపాడ్‌కు చేరుకున్న రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌కు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఇన్‌చార్జి ఎస్పీ



హర్షవర్ధన్ రాజు తదితరులు ఘనంగా వీడ్కోలు పలికారు.

# ఇంధన ధరల పెంపునకు నిరసనగా వామపక్షాల రాస్తారోకో

## ఎమ్మిగనూరులో పెట్రోల్, డీజిల్ మరియు గ్యాస్ పెంపుపై నిరసన కార్యక్రమం



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు జూన్ 10**

కేంద్ర ప్రభుత్వం ఇటీవల వరుసగా పెంచిన పెట్రోల్, డీజిల్, మరియు ఎల్పీజీ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ, వామపక్షాల (సీపీఐ, సీపీఎం, మరియు ఇతర వామ పక్షాలు), సీపీఐ (ML) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో కార్యకర్తలు బారిగా పాల్గొని మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఉధృత రాస్తారోకోలు, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు,నిరసన కార్యక్రమాలు చేపట్టారు.స్థానిక ఎమ్మిగనూరు సోమప్ప సర్కిల్ ప్రధాన సెంటర్లలో వామపక్ష నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. దీంతో ప్రధాన రహదారులపై వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయి, భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

నాయకుల విమర్శలు ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి నాయకులు రంగన్న మాట్లాడుతూ, అంతర్జాతీయ కారణాలను సాకుగా చూపుతూ కేంద్ర ప్రభుత్వం ఇంధన ధరలను అడ్డగోలుగా పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తోందని మండిపడ్డారు. మోదీ ప్రభుత్వ విధానాల వల్ల నిత్యావసర సరుకుల ధరలు కూడా ఆకాశాన్నంటుతున్నాయని ఆరోపించారు. పెట్రోలు, డీజిల్లపై వసూలు చేస్తున్న పన్నులను (సెంట్రల్, స్టేట్ ఎక్సైజ్ డ్యూటీ) తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రజా వ్యతిరేక విధానాలు ఆటో డ్రైవర్లు, దినసరి కూలీలు, మరియు మధ్యతరగతి కుటుంబాలు ఈ ధరల పెంపు వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వామపక్షాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ధరలను తగ్గించకపోతే, ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

ఈ రాస్తారోకో కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం పట్టణ/జిల్లా కార్యదర్శులు, మహిళా సంఘాల నాయకులు, మరియు వామపక్ష కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న నలుగురు అరెస్టు, మరో నలుగురు పరారీ

**మంచిర్యాల జిల్లా,జన్నారం మండలం,**
**జూన్ 9,జనసముద్రం :-**

పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్టు చేయగా, మరో నలుగురు పారిపోయారని జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపారు.ఎస్ఐ తన సిబ్బందితో కలిసి సోమవారం రాత్రి 8:30 గంటల సమయంలో జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామ శివారులోని మామిడి తోటలో డబ్బులు పందెంగా పెట్టి మూడు ముక్కలాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారంతో దాడి చేశారు.

పోలీసులను చూసి నలుగురు పారిపోగా,అక్కడ ఉన్న



మరో నలుగురు వాసాల రవి,గోనే మురళి,కోల రాజేష్,భూక్య రాజు లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 7,040/- నగదు, 4 సెల్ ఫోన్లు, ఒక ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

అనంతరం వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.సురమల్ల ప్రకాష్,పోతుగంటి వెంకటేష్,చింతల రాజకుమార్,గంధం విజయ రావు లు పరారిలో ఉన్నారని ఎస్సై పేర్కొన్నారు.

# జన్నారం రేంజ్ ఇన్‌ఛార్జ్‌గా వికాస్ బాధ్యతలు



**మంచిర్యాల జిల్లా,జన్నారం మండలం,జూన్ 9 జనసముద్రం:**
జన్నారం అటవీ రేంజ్ ఇన్‌ఛార్జ్ అధికారిగా వికాస్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.
గత వారం రోజుల క్రితమే జన్నారం రేంజ్ అధికారిగా బదిలీ పై వచ్చిన బాబా ఖాదర్ వలీ అనారోగ్య కారణంగా దీర్ఘకాలిక సెలవు పెట్టాడు.దీంతో ఆయన స్థానంలో వికాస్‌కు ఇంచార్జ్ గా బాధ్యతలు అప్పగించినట్లు ఎఫ్ డి ఓ రామ్మోహన్ తెలిపారు.
బాధ్యతలు స్వీకరించిన అనంతరం వికాస్ మాట్లాడుతూ, విధుల పట్ల కఠినంగా వ్యవహరిస్తానని చెప్పారు.
అటవీ, అటవీ ప్రాణుల సమరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.అటవీ ప్రాణులను వేటాడే వారిపై, అక్రమంగా కలప రవాణా చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రాజంపేట బలిజల్లో ఎలాంటి వర్గాలు లేవు – మోదుగుల పెంచలయ్య



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 9:**
రాజంపేట నియోజకవర్గంలోని బలిజల్లో ఎలాంటి వర్గాలు, గ్రూపులు లేవని అందరూ ఒక్కటేనని స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మోదుగుల పెంచలయ్య మంగళవారం ఇక్కడి విలేకరులతో అన్నారు. కొందరు పనిగట్టుకుని బలిజల్లో విభేదాలు సృష్టించి వర్గాలుగా చీల్చేందుకు ప్రయత్నిస్తున్నారని, వారి కుట్రలకు బలిజలు ఎలాంటి పరిస్థితుల్లో లొంగరాదని అన్నారు. డబ్బులు పెట్టి మరి బలిజలను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని చెప్పారు. కొందరు రెడ్లు రాజంపేట నియోజకవర్గంలోని బలిజలను ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. అలాంటి వారిని ఎటువంటి పరిస్థితుల్లో నమ్మవద్దని తెలిపారు. బలిజల సమావేశం ఉందని ఆహ్వానిస్తే నేను కూడా వెళ్లానని అయితే అక్కడ రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి జగన్మోహన్ రాజును విమర్శించడంతో అది ఎంత మాత్రం సమంజసం కాదని రాజును, విమర్శించాల్సిన పనేలేదని అన్నారు.
పార్టీ ఆదేశానుసారం ఆయన పని చేస్తారని ఏదైనా సమస్యలు వస్తే పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలె తప్ప రాజును తప్పు పట్టడం సరికాదని తెలిపారు. బలిజలంతా ఒక్కటిగా ఉంటూ రాబో ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపాలిటీ లలో పోటీ చేసే బలిజలను ఏకతాటిపై నిలిచి వారికి మద్దతు ఇచ్చి గెలిపించుకోవాలని, అంతకు తప్ప డబ్బులకు అమ్ముడుపోయి ఇతరులకు లొంగరాదని అన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ లో ప్రమాదం దురదృష్టకరం : నవులూరి శివారెడ్డి



నవులూరి శివారెడ్డి,
అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్.

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, జూన్ 9;**
విశాఖపట్నం లోని స్టీల్ ప్లాంట్ లో ప్రమాదం జరగటం చాలా దురదృష్టకరమైన సంఘటన అని అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నవులూరి శివారెడ్డి అన్నారు. ఈ విషయం తెలుసుకున్న శివారెడ్డి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# అన్నపనేని వారి గూడెం ఎస్ సి కాలనీ వాసుల త్రాగునీటి కష్టాలు తీర్చే నాధుడే లేడా..!

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జూన్09**
అన్నపనేని వారి గూడెం ఎస్సీ కాలనీ ప్రజలు త్రాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు, గతంలొ త్రాగునీటి సమస్య ఉందని తెలుసుకున్న NRI భీమిరెడ్డి సూరారెడ్డి గ్రామంలొ మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు, ఇప్పుడు అది గత మూడు నెలలుగా మూతపడటంతొ గ్రామస్తులు దిక్కుతోచని స్థితిలో, త్రాగునీరు లేక నానా కష్టాలు పడుతున్నారు,
వాటర్ ప్లాంట్ డొనేట్ చేసిన దాత NRI గనుక వాటర్ ప్లాంట్ మరమ్మత్తులు కూడా దాత చేయాలి అన్నట్టుగా భావిస్తున్న స్థానిక నాయకులు,
త్రాగునీటి కోసం పది కిలోమీటర్ల దూరం వెళ్లి తెచ్చుకోవలసిన దారుణమైన పరిస్థితి ఆ గ్రామస్తులు ఎదుర్కొంటున్నారు,




గ్రామస్తుల సమస్యను దృష్టిలొ ఉంచుకొని స్థానిక శాసనసభ్యులు రోషన్ కుమార్ దయతొ చొరవ చూపి సమస్యను పరిష్కరించవలసిందిగా గ్రామస్తులు కోరుచున్నారు.

# చిట్లూరు హరిజనవాడ గ్రామస్తుల దాహార్తిని తీర్చిన మంత్రి మండిపల్లి

**రామాపురంలిజనసముద్రం న్యూస్ జూన్ 9**
రామాపురం మండలంలోని చిట్లూరు గ్రామం హరిజనవాడలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో రామాపురం మండలం టిడిపి అధ్యక్షుడు సురేందర్ రెడ్డి రాజంపేట పార్లమెంట్ టిడిపి కార్యనిర్వ కార్యదర్శి వెంకటరమణ,మరియు ఆ గ్రామ టిడిపి నాయకులు,గ్రామస్తులు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అభ్యర్థించగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెంటనే స్పందించి ఆ గ్రామానికి మంగళవారం బోరు బండి పంపించి బోర్ వేయగా సుమారు మూడు ఇంచులు నీళ్లు పడ్డాయి. దీంతో ఆ గ్రామస్తులు మా గ్రామానికి శాశ్వత త్రాగునీటి సమస్య



మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ద్వారా తీరిందని ఆనందోత్సాహంతో మంత్రికి కృతజ్ఞతలు చెప్పుకుంటూ వున్నారు

# జన్నారం రేంజ్ ఇన్‌ఛార్జ్‌గా వికాస్ బాధ్యతలు



**మంచిర్యాల జిల్లా,జన్నారం మండలం,జూన్ 9 జనసముద్రం :-**
జన్నారం అటవీ రేంజ్ ఇన్‌ఛార్జ్ అధికారిగా వికాస్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.గత వారం రోజుల క్రితమే జన్నారం రేంజ్ అధికారిగా బదిలీ పై వచ్చిన బాబా ఖాదర్ వలీ అనారోగ్య కారణంగా దీర్ఘకాలిక సెలవు పెట్టాడు.దీంతో ఆయన స్థానంలో వికాస్‌కు ఇంచార్జ్ గా బాధ్యతలు అప్పగించినట్లు ఎఫ్ డి ఓ రామ్మోహన్ తెలిపారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం వికాస్ మాట్లాడుతూ,విధుల పట్ల కఠినంగా వ్యవహరిస్తానని చెప్పారు. అటవీ, అటవీ ప్రాణుల సమరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.అటవీ ప్రాణులను వేటాడే వారిపై, అక్రమంగా కలప రవాణా చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఏర్పేడు మండలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు

**-ఏర్పేడు తాసిల్దార్ కార్యాలయంలో భూకబ్జాదారులకు అండగా నిలబడుతున్న మండల అధికారులు**
**- తాసిల్దార్ కార్యాలయానికి రావాలంటేనే బెంబేలెత్తిపోతున్న ప్రజలు**
**- చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందంగా కొంతమంది వీఆర్వోలు పనితీరుపై విసిగిపోతున్న ప్రజలు**
**- ఈ మండలంలో పనిచేసే అధికారులకు ముడుపులు చెల్లిస్తే ఎలాంటి తప్పుడు డాక్యుమెంట్లు అయినా సృష్టిస్తారని ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు.**
**- పౌర సమాచార చట్టాన్ని కూడా తుంగలో తొక్కుతున్న ఏర్పేడు మండల అధికారులు**
**- కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రీ సర్వే వంటి పనులను కూడా బేకాతర చేస్తున్న మండల అధికారులు**
**- ఏర్పేడు మండల సర్వేర్ పనితీరుపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న ప్రజలు**
**- ఈ మండలంలో ఎండి పుత్తూరు గ్రామానికి చెందిన ఒక ఎస్సీ మహిళను పుత్తూరు బత్తెమ్మ అనే మహిళను తన పొలం విషయంలో రెవెన్యూ కార్యాలయం చుట్టూ కొన్ని సంవత్సరాలు తరబడి తిప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారు.**




**నెల్లూరు, జూన్ 9, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
ఇదే విషయంపై సాక్షాత్ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని అదేవిధంగా మంత్రి నారా లోకేష్ ని కలవడం కూడా జరిగిందని అయినా కూడా నాకు న్యాయం జరగలేదని దీనికి అంతటికి కారణం మండల సర్వేర్ కి మండల డిప్యూటీ తాసిల్దార్ కి విఆర్ఓకి మూడు లక్షలు డబ్బులు అడిగారని ఇస్తే నీ పని చేస్తామని వారు తెలియజేసినట్టు సదరు మహిళ వాపోతున్నారు. ఈ విషయంపై ఆర్డిఓ నేరుగా పొలం వద్దకు వచ్చే సర్వే చేసి జెండాలు నాటి వెళ్ళిన తర్వాత సర్వేలో తన పొలాన్ని తనకు చేయిస్తానని ఆర్డిఓ మాట ఇవ్వడం జరిగింది. ఆర్డీవో తన పొలాన్ని సందర్శించిన తర్వాత నాలుగు నెలలు మండలం చుట్టూ తిరిగిన గాని ఫలితం లేకపోవడంతో ఉమ్మడి నెల్లూరు జిల్లాలోనితిరుపతి కలెక్టర్ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. జిల్లా కలెక్టర్ విఆర్ఓ కి ఫోన్ చేసి తన పొలాన్ని తన పేరుతో చేసి ఇవ్వమని చెప్పడం జరిగింది. అయినా కూడా మండలంలో పట్టించుకోక పోగా ఈ మధ్యకాలంలో తాసిల్దారులు బదిలీలపై వెళ్లడంతో కొత్తగా వచ్చిన తాసిల్దార్ రాజశేఖర్ ప్రతి పేదవాడికి పని చేయమని ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ కిందిస్థాయి అధికారులు పట్టించుకోవడంలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పై అధికారుల మాటలు ధిక్కరించిన వారిలో మండల సర్వేర్ అదే విధంగా మండల డిప్యూటీ తాసిల్దార్ విఆర్ఓ వచ్చిన ప్రతి ఎమ్మార్వో ని ఆమె కన్నీళ్లు పెట్టుకున్నారు.
ఆమె మండలానికి వెళ్ళిన ప్రతిసారి ఆమెను చూసి హేళన చేస్తూ మనోవేదనకు గురి చేస్తున్నారని నీకు దిక్కు ఉన్న చోట చెప్పుకోవచ్చు అని చెప్పి ఆమెను కించపరిచి మాట్లాడడం వెళ్లిన ప్రతిసారి మానసికంగా బాధపడుతున్నారని ఆమె బాధాకరం వ్యక్తం చేసింది.
ముఖ్యంగా మండలంలో పై స్థాయి అధికారులు పనితీరు చాలా చక్కగా ఉందని అయితే ఈ ముగ్గురి వలన నేను మనోవేదనకు గురవుతున్నానని 14 సంవత్సరాలు తిరిగి నాకు ఆరోగ్యం క్షమించిందని నాకు ఏదైనా జరిగితే ఖచ్చితంగా వీళ్ళు ముగ్గురు బాధ్యతవహించాలనిఆమెబాధను వెళ్ళబోసుకున్నారు.
14 సంవత్సరాలు నేను తిరుగుతున్నప్పటికీ ఈ విధంగా నన్ను ఎప్పుడు ఏ అధికారి కూడా హేళన చేసి మాట్లాడలేదని ఇప్పుడు వచ్చిన ఈ అధికారులు కేవలం డబ్బు ఇవ్వలేదని నెపంతో నన్ను కించపరిచి మాట్లాడడం జరుగుతుందని దయచేసి పై అధికారులు గమనించి వీరిని తొందరగా ఇక్కడి నుంచి బదిలీపై పంపించవలెనని నాలాంటి బాధ వీరు చేతిలో మరొకరు అనుభవించకూడదని ఆమె ఆవేదనను వ్యక్తం చేశారు.
ప్రజలు కష్టార్జితంతో జీతాలు తీసుకుంటున్న గవర్నమెంట్ అధికారులు ప్రజలకు మంచి చేయాలే తప్ప ప్రజలను చూసి అవహేళన చేయకూడదని ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వీరి ముగ్గురిపై మునుముందు మానవ హక్కుల కమిషన్ కి ఫిర్యాదు చేస్తున్నట్లు ఆమె తెలియజేశారు.
పై అధికారులు ఆమెను డబ్బులు అడిగినప్పుడు మేము నిన్ను డబ్బులు అడిగినట్టు ఆధారాలు చూపించు తర్వాత మాట్లాడని బెదిరిస్తున్నారని ఆమె తెలియజేశారు. అయినా కూడా సాధారణమైన ప్రజలను ఒక అధికారి డబ్బులు అడిగేటప్పుడు ఎలా చూపించగలమని ఆమె ప్రశ్నించారు. 14 సంవత్సరాలు నేను తిరిగేటప్పుడు కూడా ఇలాంటి అధికారులు ఎప్పుడు నాకు కనబడలేదని ఇంత నీచంగా మాట్లాడుతూ నీకు చేతనైంది చేసుకో అని చెప్పిన అధికారులను వీళ్ళ ముగ్గురిని చూస్తున్నానని ఇలాంటి అధికారులు వలన ప్రజలు కొంతమంది ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వస్తారని దయచేసి వీళ్ళని ఉన్నతాధికారులు వీరు పైన చర్యలు తీసుకోవాలని ఇక అన్ని చోట్ల తిరిగి విసిగి వేసారి పోయానని ఇక నాకు ఆత్మహత్య శరణ్యమని ఆమె ఆవేదనను వ్యక్తపరిచారు.
ఇంతటి దారుణానికి ఒడిగట్టి నన్ను హేళన చేసిన ఈ ముగ్గురి అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోకపోతే మానవ హక్కుల కమిషన్ కి. అలాగే రాష్ట్రపతికి నాగోడు విన్నవించుకుంటానని తెలియజేశారు.

# సిమెంట్ రోడ్లు వేశారు – సైడ్ కాల్వలు నిర్మాణం మరిచారు : రూబెన్ పులిమల







**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, బొల్లాపల్లి మండలం, జూన్ 9 :'**
అన్న మాటే మళ్లీ మళ్లీ అనవలసి వస్తుంది పదే పదే మాట్లాడవలసి వస్తుంది. కేంద్ర కూటమి ప్రభుత్వం చెబుతున్న స్వచ్ఛభారత్, రాష్ట్ర కూటమి ప్రభుత్వం చెబుతున్న స్వర్ణాంధ్ర ప్రదేశ్,అనేమాటలు వినడానికి ఎంత ఇంపుగా ఉన్నాయోకానీ కనడానికి మాత్రం అంత సొంపుగా లేవు. 9.6.2026 అనగా మంగళవారం ఉదయం 10 గంటలకు పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం గరికపాడు గ్రామ్ం శివారు గ్రామమైన పమిడిపాడు గ్రామం లోని ఎస్సీ కాలనీని సందర్శించడం జరిగింది.అక్కడ ప్రజలు "ఇలా ఎలా నివసిస్తున్నారు" అన్న ప్రశ్న దగ్గరగా వెళ్లిచూస్తే ఎవరికైనా తప్పకుండా వస్తుంది. సీసీ రోడ్లు వేశారు గాని సైడ్ కాలువలు నిర్మించలేదు. ఏండ్ల తరబడి ఇళ్ళ చుట్టూ మురుగునీరు ఎటూవెళ్లే మార్గం లేదు. దుర్వాసన, దోమలు, కప్పలు వాటి కోసం పాములు ఇలా ఎన్నో సమస్యల వలయంలో ఆ గ్రామ SC కాలనీవాసులను విల విల లాడుతున్నారు.
వారి సమస్యలను అసలు పట్టించుకునే నాధుడే లేడా అన్నంతగా ఆకాలనీ వీధులు దర్శనమిస్తున్నాయి. చూడడానికి హృదయ విదారకంగా ఉన్నాయి.ఆ గ్రామం లోపల ప్రధాన మార్గాలలో డ్రైనేజీ కాలువలు నిర్మించుకున్నారు గాని, షెడ్యూల్డ్ కులాల వారిని వదిలేశారు. వినుకొండ నియోజకవర్గ స్థానిక శాసనసభ్యులు నిర్వహించే ప్రజా దర్బార్లో పమిడిపాడు గ్రామం యస్సిలు చెప్పుకోవడం లేదా లేక చెప్పుకోవాలంటే ఎవరైనా ఒప్పుకోవడం లేదా లేకపోతే ఇంకేమైనా ఉందా తెలియాల్సి ఉంది. ఏది ఏమైనా వెంటనే ఎస్సీ కాలనీవాసుల డ్రైనేజీ మురుగుని శుభ్రం చేయించి డ్రైనేజీ కాలువలు వెంటనే నిర్మించాలి.ఈ విషయమై మండల అభివృద్ధి అధికారిని కూడా సంప్రదించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతామని ఆమ్ ఆద్మీ పార్టీ తరపున పత్రిక ముఖంగా తెలియజేస్తున్నాము. ఈ సందర్శన సమయంలో మురికిపూడి పేతురు, మీసాల యోహాను, బి. నాసరయ్య, రాగిపాటి మరియదాసు, మొరిగిపోడి ఆనందరావు మొదలగు వారు పాల్గొని నాకు సహకరించినందుకు వారికి అమ్ ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కన్వీనర్ పులిమల రూబెన్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు.

# ప్రధాని సురక్షిత మాతృత్వ అభియాన్ పది సంవత్సరాలు పూర్తి స్థానిక ఆసుపత్రిలో ప్రత్యేక సేవలు

**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జూన్ 09**
ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్యువు అభియాన్ ప్రారంభమైన దశాబ్దం పూర్తి కావడాన్ని గుర్తించి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమంలో వైద్యులు, నర్సులు మరియు ఆసుపత్రి సిబ్బంది మరియు సుమారు 3040 గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.
డాక్టర్ మహేష్ వైద్యాధికారి కార్యక్రమాన్ని ప్రారంభించి సర్వసాధారణకు కార్యక్రమం ద్వారా గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవల గురించి వివరించారు. ఆయన తెలిపినట్లు, ఈ పథకం వల్ల ప్రసూతి మునుపటి సంరక్షణలో మెరుగుదల వచ్చి, అధికప్రమాద గర్భధారణలను ముందే గుర్తించగలగడం, తగిన పరీక్షలు నిర్వహించడం, అవసరమైతే ఇతర ఆసుపత్రుల్లోకి పర్యవేక్షణ చేయడం మరియు పర్యవేక్షణ కొనసాగింపుతో బలోపేతమైన సంరక్షణా వ్యవస్థ ఏర్పడిందని తెలిపారు. దీని ద్వారా మాతృమరణాలు తగ్గి, సురక్షిత గర్భధారణలు పెరిగి, దీర్ఘకాలికంగా ఆరోగ్యానికి ప్రయోజనాలు లభించాయని వివరించారు.





డాక్టర్ దత్తశ్రీ గైనకాలజిస్ట్ గర్భిణీ స్త్రీలతో ప్రత్యక్షంగా మాట్లాడి, అవసరమైన రక్తపరీక్షలు నిర్వహించించడం, అందరూ రోజువారీగా ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవడం, పోషకాల పుష్టి ద్వారా సరైన ఆహారం తీసుకోవడం ముఖ్యమంటూ సూచించారు. గర్భధారణలో పాటించవలసిన ముఖ్య జాగ్రత్తలు, అసహ్య లక్షణాలు కనబడితే వెంటనే వైద్యసేవలను సంప్రదించాలని స్పష్టం చేశారు.
కార్యక్రమంలో హెడ్ నర్స్, స్టాఫ్ నర్స్ మరియు ఆసుపత్రి సిబ్బంది గర్భిణీ స్త్రీలకు తక్షణ సేవలు, సూచనలు మరియు అవసరమైన పరీక్షలు నిర్వహించి సహాయపడ్డారు. పాల్గొన్న స్త్రీలు వైద్యుల సూచనల వల్ల తమ ఆరోగ్యంపై అవగాహన పెరిగిందని, అందుబాటులో ఉన్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు.
ఆసుపత్రి సిబ్బంది మరియు వైద్యులు ఈ విధమైన మహిళాఆరోగ్యశిబిరాలనుతరచుగా నిర్వహించాలని, సమగ్ర సరవేలు మరియు పర్యవేక్షణ ద్వారా సామూహిక స్థాయిలో మాతృఆరోగ్యాన్ని మెరుగు పరచేందుకు కట్టుబడినట్లుగా తెలిపారు.

# కొమరం భీమ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ లో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి







**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**

టి.నర్సాపురం మండలం ఎపిగుంట పంచాయతీ రామమ్మగూడెం గ్రామంలో ఆదివాసి నాయకులు కొమరం భీమ్ మరియు డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని కొమరం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు ఆదివాసి నాయకులు సంప్రదాయ థింసా నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, ఆదివాసుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానాయకుడు కొమరం భీమ్ అని, జల్–జంగల్–జమీన్ నినాదంతో గిరిజనుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం, విద్యాభివృద్ధి కోసం చేసిన కృషి దేశానికి మార్గదర్శకమని కొనియాడారు.

యువత కొమరం భీమ్, అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్య, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని సూచించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, విద్యా మరియు ఉపాధి అవకాశాల పెంపు కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.

పోలవరం నియోజకవర్గంలోని గిరిజన గ్రామాల సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ట్రైకర్ చైర్మన్ బొరుగుల శ్రీనివాస్, శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, ఎస్టీ కమిషన్ నెంబర్ కాకి లక్ష్మి, సభాధ్యక్షులు కోసం అంజిబాబు,ఏఎంసీ చైర్మన్ పొట్ట రామారావు, మాజీ జెడ్పిటిసి నల్లూరి వెంకట చలపతిరావు, ఏఎంసీ డైరెక్టర్లు జట్ల సత్యనారాయణ, తొమ్మిదేళ్ల శ్రీనివాస్, టిడిపి మండల అధ్యక్షులు నాయుడు రామకృష్ణ గౌడ్, కూటమి నాయకులు పిన్నమనేని మధు, జీవరపు శ్రీరామ్మూర్తి, కాల్నీడి రాంబాబు, శ్రీనివాస్, చింతలపూడి నవీన్, తోట సత్యనారాయణ, పింగుల మధు, ఆదివాసి జేఏసీ వైస్ చైర్మన్ మొడియం శ్రీనివాస్, ఆదివాసి సంఘం సలహాదారులు కొవ్వాసు శ్రీనివాస్, సోదెం ముక్కయ్య, తదితర కూటమి నాయకులు, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

# ఆటలకు ఆటంకంగా మారిన చెట్లు.. తొలగించాలని గ్రామస్తుల విజ్ఞప్తి

**ఎల్కతుర్తి, జూన్ 9 (జనసముద్రం)**

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని సూరారం గ్రామ జెడ్పీఎస్ హైస్కూల్ ఎదురుగా ఉన్న క్రీడా మైదానంలో ఇటీవల నాటిన చెట్లు విద్యార్థుల ఆటలకు ఆటంకంగా మారాయని గ్రామస్తులు, విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గతంలో ఈ విశాలమైన మైదానంలో విద్యార్థులు కబడ్డీ, ఖో–ఖో, క్రికెట్ తదితర క్రీడలు ఆడి తమ ప్రతిభను చాటుకునేవారు. అయితే ప్రస్తుతం మైదానంలో వివిధ రకాల చెట్లు నాటడంతో క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం కష్టసాధ్యంగా మారిందని వారు పేర్కొంటున్నారు.దీంతో విద్యార్థులు, యువకులు ఆటల కోసం ఇతర ప్రైవేట్ స్థలాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలకు చెందిన మైదానంలో చెట్లు నాటడం వల్ల విద్యార్థుల క్రీడా కార్యకలాపాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఆ చెట్లు ఎవరి అనుమతితో, ఏ ఉద్దేశంతో నాటారనే విషయాన్ని పాఠశాల యాజమాన్యం పరిశీలించాలని




కోరుతూ, జూన్ 15 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.క్రీడలకు ఆటంకంగా ఉన్న చెట్లను అవసరమైతే తొలగించి, మైదానాన్ని తిరిగివిద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్తులు పాఠశాల ప్రధానోపాధ్యాయులను కోరారు. విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి క్రీడలు అత్యంత అవసరమని, అందుకే మైదానాన్ని క్రీడలకు అనుకూలంగా తీర్చిదిద్దాలని గ్రామ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# చొప్పకట్లపాలెంలో ఉత్సాహంగా బడిబాట కార్యక్రమం

- **పాల్గొన్న సర్పంచ్ అశ్విని, ఉప సర్పంచ్ పల్లా కొండలరావు**
- **ప్రభుత్వ పాఠశాల గొప్పదనం వివరించిన హెడ్మాస్టర్ ప్రసాద్, టీచర్ అనిత**
- **ఫలితాల్లో బోనకల్ మండలంలో ప్రభుత్వ విద్యార్థులదే పై చేయి**



**ఖమ్మం జిల్లా, బోనకల్,**
**జనసముద్రం న్యూస్ ప్రతినిధి, జూన్ 9:**

బోనకల్ మండలం చొప్పకట్లపాలెం గ్రామంలో మంగళవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రైవేటు పాఠశాలకు వెళుతున్న విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సర్పంచ్ కాటేపల్లి అశ్విని శేఖర్, ఉప సర్పంచ్ పల్లా కొండలరావు, వార్డు సభ్యులు విజ్ఞప్తి చేశారు. 22 మంది విద్యార్థులు ఈ ఏడాది ప్రైవేటు స్కూల్ మానేసి ప్రభుత్వ పాఠశాలలో చేరతామని హామీ ఇచ్చారు. బుధవారం కూడా మిగిలిన పేరెంట్స్ ను కలవాలని నిర్ణయించారు. చొప్పకట్లపాలెం ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ ముదిగొండ కృష్ణ ప్రసాద్, టీచర్ దుండేటి అనిత లు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను పేరెంట్స్ కి వివరించారు. ప్రస్తుతం 38 మంది మాత్రమే విద్యార్థులు ఉన్నారనీ, మండలంలో తమ స్కూల్ అన్నింటా మెరుగ్గా ఉందన్నారు. బిల్డింగ్స్, ఆట వస్తువులు, విశాలమైన ప్లే గ్రౌండ్, ఉచితంగా ఇంగ్లీష్ మీడియం విద్య, మధ్యాహ్న భోజనం, స్నాక్స్ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది నుంచి చొప్పకట్లపాలెం గ్రామంలో ప్రీ ప్రైమరీ స్కూల్ ప్రారంభం అవుతోంది. ఒక టీచర్, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. టీచర్ కి ఇంటర్మీడియట్, ఆయాకు పదో తరగతి విద్యార్హతలు కాగా మండల విద్యాధికారికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పాఠ్య పుస్తకాలు, భోజనం లతో పాటు ఈ ఏడాది నుంచి ఉచితంగా బ్రేక్ ఫాస్ట్ సదుపాయం అందుబాటులోకి వచ్చిందన్నారు. ఎడ్యుకేషన్ కిట్, యూనిఫారం, షూ, టై అందిస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులే సమగ్రంగా మనో వికాసం కలిగి ఉంటున్నారని ఋజువౌతోంది. ఈ ఏడాది మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులే మంచి ఫలితాలు సాధించిన విషయాన్ని పేరెంట్స్ కు గుర్తు చేశారు. విద్యార్థులకు న్యాయం జరగకపోతే ప్రతి నెలా జరిగే పేరెంట్స్–టీచర్స్ మీటింగ్ (పి.టి.ఎం) లో ప్రశ్నించే అవకాశం, అధికారం పేరెంట్స్ కి ఉందన్నారు. అన్ని అంశాల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారనీ ప్రైవేటు స్కూల్ లో ఎవరు, ఎలా బోధన చేస్తున్నారో కూడా పేరెంట్స్ గమనించాలి. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బండి జయమ్మ, జెడ్.పి.హెచ్.ఎస్ చిరునోముల ఉపాధ్యాయులు షేక్ ముంతాజ్, కె.వెంకటేశ్వర్లు, ఎం.తిరుపతిరావులతో పాటు క్రై సంస్థ బాధ్యులు అరుణ, వార్డు సభ్యులు బోయినపల్లి లక్ష్మి, కొండేటి అప్పారావు, మాజీ సర్పంచ్ శ్రీలక్ష్మి, మాజీ వార్డు సభ్యులు ఆవుల నాగేశ్వరరావు, తన్నీరు హనుమంతరావు, మల్టీ పర్పస్ వర్కర్స్ బోయన సుధాకర్, దరిశ రాము తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద ఘటన పై తన సానుభూతిని తెలియజేసిన నవులూరి శివారెడ్డి



**జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం, జూన్ 9 :**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని రామాటాకీస్ లైన్ లో గల రామాటాకీస్ సినిమా థియేటర్లలో ఆదివారం జరిగిన అగ్నిప్రమాద ఘటన పై అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నవులూరి శివారెడ్డి తన సానుభూతిని తెలియజేశారు. ఇలాంటి అగ్ని ప్రమాదాలను నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

# ఓ పి ఎం ఎస్ రసీదుల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి, మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,



**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 9, 2026:**

ధాన్యం కొనుగోలులో ఆన్లైన్ ప్రొక్యూర్ మెంట్ మేనేజ్మెంట్ సిస్టం (ఓ పి ఎం ఎస్) త్వరగా పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి ఎస్.డబ్ల్యూ.సి. నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలులో ఓ పి ఎం ఎస్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ నిర్దేశిత గడువులోగా జిల్లాలో ధాన్యం ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఆ దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంల ఎ సి ఎస్ ఓ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్మన్ భాషా శిక్షణ ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు, మంచిర్యాల జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 9, 2026:**

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్, ఉపాధి శిక్షణ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అందిస్తున్న జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంచిర్యాల జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ నెల 10వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలో గల ఇల్లందు క్లబ్ లో రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద చేతుల మీదుగా శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని, జర్మనీ తో పాటు ఇతర యూరోపియన్ దేశాలలో ఉపాధి అవకాశాలను పొందేందుకు అవసరమైన భాషా నైపుణ్యాలను అభ్యర్థులకు అందించడం జరుగుతుందని, జర్మన్ భాషలో ప్రాథమిక, మధ్యస్థాయి పరిజ్ఞానాన్ని అందించడంతో పాటు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలకు సన్నద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. విదేశీ ఉపాధి అవకాశాలపై ఆసక్తి కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పగడ్బందీగా నిర్వహించాలి: మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు



**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 09,2026:**

జూన్ 25వ తేదీ నుంచి చేపట్టనున్న ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు అన్నారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్, భీమారం, జైపూర్ మండల తహసిల్దార్ కార్యాలయాలను బి సెక్షన్ సూపరింటెండెంట్ మధుసూదన్ తో కలిసి సందర్శించి సిబ్బందితో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం, సాదా బైనామా దరఖాస్తులు, భూభారతి పెండింగ్ దరఖాస్తుల పరిష్కరణ సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 3వ విడత సర్ లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జూన్ 25 వ తేదీ నుంచి నిర్వహించనున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాటులకు తావు లేకుండా సక్రమంగా నిర్వహించాలని, బూతు స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని, సూపర్వైజర్లు, ఏఈఆర్వోలు పనుల పురోగతిని పరిశీలించాలని తెలిపారు. ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి పోర్టల్ ను అందుబాటులోని తీసుకువచ్చి ప్రజల యొక్క ప్రతి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని, ఈ క్రమంలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కరణ వేగవంతం చేయాలని తెలిపారు. సాదా బైనామా దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేసి క్షుణ్ణంగా పరిశీలించి ఆమోదించాలని తెలిపారు. కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, కార్యాలయానికి వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని, సర్టిఫికెట్లను నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
www.janasamudram.com
www.epaper.janasamudram.com
సంప్రదించండి..9494184136

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram